The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, (Dn.) THURSDAY 2-5-1935	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

107606

సంపుటము ౯ } శా.శ.౧౮౫౭ శ్రీయువనామసం॥ చైత్ర బ॥ ౧౪ గురువారము ౨౭-౭-౪౪ ఫ. { సంచిక ౩౭

రాయచూరులో క్షామపరిస్థితులు

ప్రభుత్వ ప్రకటనకు

శ్రీమతి పద్మజానాయుడుగారి జవాబు

"ప్రభుత్వమువారు ౧౯అర్దిబెహేష్తు ౧౩౫౮ తారీకుగల ప్రకటనలో ఋతుపవనములవర్షము కొంతకురియక నష్టమైనందువల్లను, కురిసినవర్షమైనను అన్నిచోట్ల తృప్తికరముగా కురియనందువలనను రాయచూరుజిల్లాలోని అయిదు తాలూకాలలో పంటలు, పశువులమేతతక్కువగు పరిస్థితులు గలవు కాని క్షామపరిస్థితులు యెక్కడగాని లేవనియు, ఇనవరిలోపడినవర్షము ఆలస్యముగా విత్తబడిన రబ్బీపైర్లకు చాలవరకుబాగు పరచినదనియు, దైవాదృష్టవశమున అరబ్బీపైర్లు యీసారి సాధారణముగా చాలాయెక్కువగావేయబడినవని నివేదించబడినదనియు ప్రభుత్వమువారికి తృప్తి గలిగినది. ఇప్పటివరకు బాధితప్రదేశములో ప్రజలకు ప్రభుత్వకోశమునుండి యెంత ఔదార్యము చూపవీలగునో అంతఔదార్యమున్న జూపబడినదని ప్రభుత్వమువారు తృప్తిజెందినారు. ప్రభుత్వమువారు ఆమతించినట్టిపనులనే నవాబు సాలార్ జంగ్ గారును కొప్పల్ జాగీరులోఆజ్ఞాపించియున్నారు." అనుఅభిప్రాయమును ప్రకటించిరి. రాయచూరులోను కొప్పలులోను పరిస్థితులనుగూర్చి అధికారులును అనధికారులును ప్రత్యేకముగపరిస్థితులనుచూచియుండినవారై చెప్పినఅభిప్రాయములనన్నిటిని నేను సేకరించినాను. వాటినుండిజాగ్రతగా అతిశయోక్తులనుతీసి నికరమైన వాస్తవమును చేర్చిచూడగా, నేను పయిప్రభుత్వాభిప్రాయమును ఆమోదించజాలకున్నాను. పయి బాధాపరిస్థితులసంబంధములగు యేర్పాట్లకుసంబందించిన అధికారులు, క్షామము, (Famine) అనుమాట యొక్కయు, దుర్లభత్వము, (Scarety) అనుమాట యొక్కయు అర్థములలో భేదముపయి కొట్లాడుచు కాలముగడుపుచున్నను, ఇప్పుడు కొప్పలుజాగీరులోను, రాయచూరు జిల్లాలోని అయిదు తాలూకాల (మాణవి, సింధనూరు, కుష్టగి, గంగావతి) లోను బాధాకరమైనక్షామముగలదనిచెప్పుటకు నేనుసాహసించుచున్నాను. ఇంతవరకు యీపరిస్థితినెదుర్కొనుటకు తగినపనుల చేయించలేదనియు చెప్పుటకు నేను సాహసించుచున్నాను. నేనీయభిప్రాయము నిదివరకే చెప్పియుంటిని. మరియొకసారిగూడ చెప్పుట నావిధియనితలచుచున్నాను." అని శ్రీమతి పద్మజానాయుడుగారు రాయచూరుజిల్లాలోను, కొప్పల్ జాగీరులోనుక్షామపరిస్థితులనుగూర్చి తయారుచేసినవివేదికయందు ఉపోద్ఘాతములో ౧౯అర్దిబెహేష్తు ౧౩౫౮ వ తేదినాటి ప్రభుత్వప్రకటనలోని అభిప్రాయములు యదార్థసమీపములుకావని సవాలుచేయుచున్నది.

శ్రీమతి పద్మజానాయుడుగారు గత ఫిబ్రవరి ( ) మాసముమధ్యలో రాయచూరుజిల్లాలో బాధితములగు అయిదుతాలూకాల (మాణవి, సింధనూరు, లింగుసుగూరు, కుష్టగి, గంగావతి) లోను కొప్పల్ జాగీరులోను సంచారమొనర్చి, అక్కడిపరిస్థితులనుగూర్చి న్యాయమైన అభిప్రాయమునకు వచ్చుటకుగాను వలసిన వివరములనన్నిటిని జాగ్రత్తగాను నిష్పక్షపాతముగాను గ్రహించిరి. వారు వివిధప్రభుత్వశాఖలఅధికారులను దర్శించి వారివారి అభిప్రాయములను గ్రహించిరి. మరియు ప్రభుత్వమువారు బాధానివారణకై ప్రారంభించిన పనులనుచూచి వాటివివరములను ప్రభుత్వాధికారులనుండి గ్రహించిరి. భూస్వాములను, వర్తకులను, వకీళ్లను ఆ బాధితప్రాంతములోని పరిస్థితుల యథార్థముగ చెప్పగలయితరులను కలిసి వారిఅభిప్రాయములను తెలిసికొనిరి. ఇంతేగాక తామే స్వయముగా అనేకగ్రామములకుపోయి అక్కడిరైతులను పొలములకు నీటిపారుదల విషయములోను, పశువుల విషయములోను, పైర్లపరిస్థితులనుగూర్చియు నిరుద్యోగమునుగూర్చియు వారికిగల కష్టములేవేవో ప్రభుత్వాధికారుల యొక్కయు పటేలుపట్వారీలయొక్కయు సముక్షములోనే అడిగితెలిసుకొనిరి. తర్వాత బళ్లారిలో క్షామపరిస్థితి యేర్పడినదని మదరాసు ప్రభుత్వమువారిచే ప్రకటింపబడి క్షామబాధానివారణకర్మలు చేయింపబడుచుండుటచే అక్కడికిపోయి అంతయుగమనించి రాయచూరు కొప్పల్ జాగీరుపరిస్థితులతో పోల్చుకొనిరి. ఈప్రకారం యింతసాక్ష్యము సముపార్జించి ఆలోచించి తత్వాతి తమ అభిప్రాయమును నివేదికగా ప్రచురించినది.

ఈప్రాంతములన్ని [illegible] సంవత్సరములనుండియు వర్షము కావలసినంతకురియక, కురిసినను యెక్కడా సమముగా కాక ఒకచోట అతివృష్టిగను మరొకచోట అనావృష్టిగను కురిసియుండుటవలనను, గతసంవత్సరము ఋతుపవనము యేమాత్రమును వర్షమునీయక పూర్తిగా నష్టమైనందువలనను యెప్పుడు ఆప్రాంతపు రైతుల అతిభయంకరమగు కష్టము యేర్పడనది ఖరీఫుపైర్లు పూర్తిగ నశించినందువల్ల ప్రభుత్వమువారు రాయచూరుజిల్లాలో రూ ౧౩ ౫౮ అణాలవంతున ఖరీఫుకిస్తీని వసూలుచేయక ఆపియుంచుటకు ఆజ్ఞప్రసాదించినారు ఇంతేకాక ఆర్థికదుస్థితికారణముచే నిజాంరాష్ట్రమంతటికిని ప్రసాదింపబడినట్టి రూపాయ ౧కి ౨ అణాలవంతున మాఫీ యీరాష్ట్రమునకు చెల్లినవి. మరియు ప్రభుత్వమువారు ౧౪ లక్షలరూపాయలవరకు తక్కావిఋణములనీయ నాజ్ఞప్రసాదించిరి. ౧౪ లక్షలరూపాయలను బాధితులకు పని నిప్పించుపనులను ప్రారంభించుటకై మంజూరుచేసిరి. కొప్పల్ జాగీరులో నష్టమైన ఖరీఫుపైర్లకు మాఫీలేదు. బరాయించాలేదు. "పన్నులు అతికఠినముగా వసూలుచేయబూనబడుటచే రైతులు వాటిని చెల్లించజాలక తమగ్రామములను వదలిపెట్టి బ్రిటిషిండియాకుపోయి. అక్కడ వారిని ఆదరించువారు లేరు. వారికి నమ్మకముగా పనిదొరకునను ఆశయులేదు రాయచూరుజిల్లాలోకూడ ఇట్లే జనులు పశువుల మేతకొరకై కరవుప్రాంతమునుండి కొంచెము మేలైనప్రాంతములకు కొందరును, పనిసంపాదించుకొనుటకై బ్రిటిషిండియాకు కొందరును లేచిపోయినారు."

బాధితములగుప్రతితాలూకాలోను ప్రభుత్వమువారిచే కఱవుబాధ తగ్గించుద్దేశ్యముతో కల్పించబడినపనులు అనేకములకు పనినిప్పించజాలినవని ప్రభుత్వమువారనుచున్నారు. కాని చాలామందికి పనినీయజాలనంతతక్కువగా ప్రారంభింపబడిన గ్రామబాధానివారకములగు పనులుతప్ప తక్కినవి క్షామబాధానివారకములనదగినవేకావని పద్మజానాయుడుగారి హితము. ఏలన, ఈపనులను తత్సంబంధమగు ప్రభుత్వశాఖవారు నిర్వహించక గుత్తేదారులకు వదలినారు. గుత్తేదారులకు లాభము ప్రధానముగనుక యెవరికైతే పనినిచ్చుటకని యీపనులుద్దేశింపబడినవో అవ్యవసాయకుల కష్టములను అవసరములను ఈ గుత్తేదారలు గ్రహింపజాలరు. ఇవుడు చేయించబడు పనులలో రోడ్డుకు కంకరవేయుట, గట్టినేల పగులగొట్టుట—యివియేవిధము. ఈపనులకు పనితనపునేర్పు అవసరము, కాబట్టి యీపనిగాని పనిచేయించు సమయముగాని ఆపనులలో నేర్పులేక వ్యవసాయమునకుమాత్రమే అలవడి రోజులకొలది చాలినంతసుఆహారములేక. దొరికినంతయైనను పుష్టికరముగానందున బలముడిగిన రైతుకు అనుకూలమైనవికావు. అందువల్ల అతడు యీపనిచేసి తనకును తనకుటుంబమునకు ఆహారమునకును, తనపశువులకు మేతకును చాలినంతకూలి సంపాదించుకొనజాలకున్నాడు. అందువల్ల అతడు యెంతపనిచేసినది లెక్కించక, అతనికి యీకష్టకాలమందు అవసరములకు తగినంతవరకైనను కూలిని యింతయని నిర్ధారణచేసి యిచ్చిననేగాని అతనికి యీపనులు లాభకారులుకాజాలవు. అతనిబిడ్డలకు, అతనిపై ఆధారపడియుండువారికి ఆహారమిచ్చుటకును: బళ్లారిలోవలె పనివారి[illegible] చుటకు కేంద్రశిబిరాలను యేర్పరచుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించిననేగాని వారుచేయించు పనులవల్ల రైతుపొందుకూలి అతడు బ్రతుకుటకు చాలదు.

జిల్లాలోనంతటను పశువులకు మేత, త్రాగుటకునీరు చిక్కక అవస్థపడుచున్నవట. అందువలన రైతులు పశువుఒకటింటికి రెండుతేక మూడు రూపాయలవంతున వాటిని కసాయివారలకు అమ్మివేయుచున్నారట. ఇదివరకు పశువులసంఖ్యాగణనములోనే అంతకుపూర్వపులెక్కతో నాటికి ౧౦వంతున రాయచూరుజిల్లాలోని పశువుల సంఖ్య తగ్గినట్లు తెల్పబడెను. కాబట్టియిపుడు తక్షణమే అక్కడి పశువులకు మేతలభించునట్లు చేయనిచో ఆజిల్లాలో బొత్తిగా పశువులులేని కాలమేరావచ్చునని పద్మజా దేవిగారు ఊహించుచున్నారు. ఈసంవత్సరమువర్షములు కురిసెడి సందేహముకురిసినను రైతులు సేద్యపుపనులు జేయజాలరు. రైతులుపశువులనేగాక యింట్లోసొమ్ములను వ్యవసాయపుపనిముట్లను యింటి సామానులనుకూడ అమ్మవలసివచ్చినది, వారికప్పులు అమ్ముటకుగాని, రహనుపెట్టి అప్పుదెచ్చుటకుగాని ఉపయోగించనినిష్ప్రయోజనములుమాత్రమే మిగిలియున్నవి.

"ఈమధ్యజనవరిలో కురిసినవర్షములచే ఆలస్యముగావిత్తబడిన రబ్బీపయిర్లు చాలబాగుపడినవి. అదృష్టవశాత్తుగ యీపయిర్లు యీ సారి సంవత్సరము సాధారణముగ వేయబడు విస్తీర్ణముకంటె యెక్కువగ వేయబడినవి." అని ప్రభుత్వమువారనుచున్నారు. ఆజిల్లాలలోని భూస్వాములును రైతులును చెప్పినఅభిప్రాయములచేగాని, లేకవరుసగా ౧౩ ఆజూరు, ౨౭ ఆజూరు, ౩౦యిస్ఫందారు ౧౩౫౮ఫ॥ తేదులతో అంతమగువారములను

గూర్చి ఆదాదెప్పుమూరి శాఖవారు ప్రకటించిన కాలమానవివేదికలచేగాని సమర్థింపబడుటలేదు రబ్బీపయిర్ ఖరీఫుపయిర్లంతేనష్టమయినవని చెప్ప వచ్చును. మానవి, సింధనూరు తాలూకాల లోనకొప్పల్ జాగీరులలోను మొల్లకొలదిజూచిన ఒక కైనదున్నసేద్యము చేయబడనిపొలములుకనబడును. ఆలస్యము గా విత్తినను పెరిగిన జొన్నప్రత్తి పైర్లు చాలబాహీనములు ఇవియైనను రాయచూరులోను కొప్పల్‌లోను జనవరినెలలో ఆఖరు వారమున కురిసిన అతివర్షముచే నష్టపడినవి. కొప్పల్‌లో ఖుష్కీబాపైరు రూ 30000 లవరకు నష్టపడినది- మద్గల్ (లింగసుగూరు తాలూకా) లో ఒక్కరోజు ౧౦ మొదలు ౧౧ అంగుళముల వరకు వర్షముపడుటచే అగ్రామములో నాలుగు చెరువులును చుట్టుప్రక్కల గ్రామములలో చెరువులును తెగి నీరంతయు ప్రవహించునపుడు రాళ్ళనుత్రోసికొని తెచ్చి పొలములలో వదలెను. నిజముగా ౨౦ మొదలు ౩౦ వరకు సర్వేనెంబర్లుగల భూములు కొంతకాలము పాడుపడియుండును. ఆ పొలములను తిరిగి సేద్యమునకు పనికివచ్చువానిగ జేయుటకు నెంబరు ౧ కి రూ ౨౦౦ మొదలు రూ ౪౦౦ వరకు పెట్టుబడిఖర్చు అగును.

కొప్పల్ జాగీరులో ఈమధ్యనే రబ్బీపైరుపై రూ ౧ కి ౨ అణాలలమాఫీకిని, ౪ అణాల బరాయిందా కును ఆజ్ఞప్రసాదింపబడినది. రాయచూరులోవలెనే క్షామనివారణపనులు చేయించుటకై రూ ౬౦ ౦౦ లు మంజూరు చేయబడినవి. అవియింకను ఆ పలుపరుచదగియున్నవి. రాయచూరులో పరిస్థితులు కొప్పల్‌లోవలెనే యున్నను రాయచూరులో యింతవరకు రబ్బీపైరుపైమాఫీ లేనేలేదు.

పరిస్థితులయంతటినిగూర్చి తమయభిప్రాయమును జెప్పుచు పద్మజాదేవిగారు రాయలసీమలో వలెనే రాయచూరుజిల్లాలోను కొప్పల్ జాగీరులోనుకూడ క్షామమును ప్రకటించి తద్బాధను ఉపశాంతింపచేయుటకై చేయదగినపనులను ప్రభుత్వమువారు చేయవలయునని చెప్పినది.

అట్టిపనులను సూచించుచు, క్షామనిధిలో యెక్కువభాగమును వెంటనే రాయచూరు కొప్పలులోను, రాష్ట్రములోనింకను క్షామబాధగల తావులలోను బాధపడువారిని సంరక్షించుటకై వ్యయము చేయబడవలెననిరి. ౧౯౪౪ ఫ. ఆయవ్యయ పత్రప్రకారము క్షామనిధిలో ౨ కోట్ల ౬౪ లక్షల రూపాయలుగలవు. ఇది ముఖ్యముగా రైతులనుండి పన్నలద్వారా చేరినదైనపుడు కష్టదశలోనుండు వారికే వ్యయము చేయబడుటయే దానికి న్యాయమైనినియోగము.

శాశ్వతముగా క్షామబాధను తప్పించుటకు కొన్నిమార్గముల సూచించుచు పద్మజాదేవిగారు తుంగభద్రా ప్రాజక్టువిషయములో వాదములనుమాని పనిజేయుట అత్యావశ్యకమనుచున్నారు ఇంతేగాక అడవులను వృద్ధిచేసి కాపాడుట, పశువుల మేతకై వేయుపైర్లను యెక్కువచేయుట, చేతితో వడకుట నేయుట, ఉప్పుచేయుట మొదలగు గృహపరిశ్రమల అభివృద్ధికిగల అవకాశములను వికసింపజేయుట—— యీవిధానములచే రాయచూరు క్షామప్రాంతముయొక్క భావిచరిత్ర పూర్తిగా మారగలదు.

—

ఆదిమాంధ్ర సంఘ సంస్కారణలు

—

మాలవారలలోని ఉపజాతుల అంతర్భేదములు

—

ఈజాతిని మన్నెపువారని పలుతావులలో వాడుదురు. కాని ఇదియునువృత్తి వాచకముగానే తెలియుచున్నది. అందులో కొన్ని గ్రామసంబంధమైనవిగను, కొన్ని మతసంబంధములుగనున్నవి.

ఇందు వైష్ణవపురోహితులగుదాసరులు, శైవ పురోహితులు జంగములు. శక్తిపూజారులగుశాక్తేయులు. పంబలవారు. బయినిడివారు. బేల్దారులవారు. ఎల్లమ్మవారు. పోచమ్మవారు మొదలగువారుఅందరు మొత్తముమీద మాలజాతికే చెందినవారే వీరికులవిభేదములవిలిపి వీరికొక సమయమున సహాయమొనరించినవారిని మాష్టివారనియు, మరికొందరిని గుత్తపుమల్లన్నయనియుఅందురు. కొందరిలో భోగము వారివలెను వేశ్యావృత్తి గల వారు ప్రతిసంవత్సరము ఇంటింట త్యాగముఅనుపేర సర్వావధము గ. కొంతధన ధాన్యములు వసూలుచేసుకొను వాడుకగలదు. వీరినిఅరిహారనివాడుచుందురు. వీరుకేవలము మాలవారిభిక్షత్యాగముతోనే జీవించుచుండెదరట. ఒకవారు గుఱ్ఱపుమల్లన్నవారికిన్ని మాలవారికిగలిగినసంభాషణలలోమాలవారు త్యాగ మెందుకివ్వవలయునని ప్రశ్నింప. పూర్వమునుంచి మాకున్నకట్టడిత్యాగమనియు. అట్టినిర్బంధ త్యాగము తప్పకుండయివ్వవలయుననియు యివ్వకలేకపోయినయెడల మమ్ము మీరుఅంటుకొనుటకెనియు. మాకు మీరువియ్యపుపొత్తు సలపుటకు తలవడు మరియుచెప్పిరి వారిప్రకారము మహానాడుమాలపెలవారందరు తమసంఘములో యీక్రింద సూచించిన సంస్కరణలు చేయుట శ్రేయస్కరము.

మాలజాతిలోవిధనవంతుడైనను దరిద్రుడైనను వృత్తిభేదము చూడక సంబంధములు కూర్చుకొనవలయును

మాలవారికిన్ని మాష్టివారికిని వియ్యపుపొత్తుకంచపు పొత్తు యుండవలయును.

మాలవారు గుఱ్ఱపుమల్లన్నయను అర్భవాని తమపెద్దన్నకుమారులుగా భావించి అంటుటయే సంబంధ బాంధవ్యములు కూర్చుకొనవలయును. వారికిఆచారవ్యవహారములు తమవిగా మార్చవలయును, ఊరిబైటనుంచే వారల్నాటు కూడుకొని తమ తమబంధువులతో పాటు ఇండ్లలోనే బస ఏర్పాట్లు చేయవలయును.

మాలవారలలో భోగమువారివృత్తి నిర్మూలించి పెండ్లిపేరంటములు సంబంధబాంధవ్యములు.సమకూర్చుకొనవలయును. వ్యభిచారవృత్తిపూర్తిగామానవలయును. పరిస్థితిపు బ్రతుకుదెరువునకుగాను మాలవారలుతిమతిమ శక్త్యనుసారము దానములుఇవ్వవచ్చును. నిర్బంధత్యాగములు అవసరములేదు. తక్కొరికగ్రమక్రమముగ యాచకవృత్తిమాని స్వతంత్రజీవనమునకు పాటుపడవలయును.

జంగములు, దాసరి తమతమశిష్యులకు మతభేదములు కల్పించి పరమతములవారు జేసెగూడదనియు. వైష్ణవ, శైవ, బ్రహ్మ, శాక్తేయు-చతుర్విధమతములవారు కలిసిమెలిసి సంబంధబాంధవ్యముల నొనగూర్చుకొనవలయును.

మాలవారిలలోకొంతమంది సర్కారు చిన్నఉద్యోగములందుండి. తమగౌరవమునకు భంగము గలుగునను భయముచే నిజముయిసకులను చెప్పరు. మాయుల్లము. మొదలియార్లము. పిళ్లైలము.ముదలియారులమనియుగూడ చెప్పుటచే మాలజాతికి యుండు గౌరవమునకు కళంకము ఏర్పడుచున్నది.

పండుగలు

ఆంధ్రజాతీయులతోపాటు మాలవారుగూడ అన్నిపండుగలుచేయవచ్చును. కొన్నిచోట్లలో వినాయకచవితి మాలవారలుచేయగూడదనియున్న నియమముఖండించి వినాయకచవితిపండుగ తప్పకుండచేయవలెను.

జాతిభేదములతో పాటు కొన్నిగ్రామాదులలో మాలవారివధూవరులను ఊరేగనివ్వని యాటంకము తొలగించవలెను. ఇదిఆంధ్రజాతీయ పురోహితులకుసాధ్యోపాయమేగాని వేరొండుగాదని తెలియుచున్నది.

మాలజాతిలోకొంతమంది రోడ్డుఊడ్చుట. ముఱ్ఱెలమ్ముటతప్పనియని నిక్కు,సల్గి, కూతిచ్చను లేకయున్నారు. అదికూడదు.

మాలవారిలో గ్రామనౌకర్లలో చిన్నబ్యాగరి పెద్దబ్యాగరి ముఖులలోతపాసు కన్నారు. వారుపొలీసపని చేయువారుకొక్కనుక ఈపనివారిని కొంతమందిమాలలు ఏకులుగా చూచెదరు. ఇది న్యాయముకాదు. కనుక ఈపనివారిని, కొంతమందిమాలలు ఏకులుగాచూచెదరు. ఇది న్యాయముకాదు. కనుక ఇక ముందు మన్నెవారును, బ్యాగరివారును. పూర్వమువలెనే సంబంధము లొనర్చుకొనవలయును. గాని కలహించుకొనగూడదు.

మాలవారుచేయు అనాచార మొకటి, దేనినంచిపికివేయవలయును. అదేమనిన, "గోమాంసభక్షణము" ఇది మాల, మాదిగె, రెండుజాతులలోగలదు. ఈయిద్దరిలో కొన్నిచోట్ల మాలవారికన్నవనియు, మరికొన్ని స్థలములందు మాదిగెవారక్కువనియులనుట గాంచుచున్నాము!

మాలవారును మాదిగెవారును సమానులేగనుక. వీరిలో మందుఅంటుదోషము తీసివేయవలెను పరస్పరవిరోధములు అంటుకోగలరు. కావునయీవిషయము సాధ్యమైనంత తొందరగా ప్రచారమొనర్చిన స్వజాత్యుద్ధరణకు పాటుబడినవారమగుదుము.

మాదిగెవారు (అరుంధతీయులు) ఇంతమిందముగా మాలవారివలె మాదిగవారిలోగూడ దేనదాసీలు. భోగమువారుమాష్టివారు, జంగములు. దాసరులు, బంజి. గ్రామకుటుంబములే గాని కొన్నిచోటులలో మాలలు నొసగిన మాత్రము తీసుకొందురు. మాదిగెలకోసరిగా మాంసముతినెదరుగాని మాదుకులను అంటుకోరు. అయితే ఇంతలోనే ఎక్కువకారేరు

మాదిగెవారలలో డక్కలివాండ్లను వారి కసవివాతి యున్నది. ఈమాదిగెలాండ్లు ప్రతిసంవత్సరము వారికినీతోహాధికముగాను నిర్బంధత్యాగములిప్పించెదరు కాని డక్కలివారిని తమఇండ్లలోనుడసె వేసుకోవరు. అన్నము పైనుంచి వేసెదరు. అంటువిషయములో మహాకర్షణము గావించెదరు.

ఇకముందుమాదిగెలు. మాదిగమాష్టివారు. మాదిగభోగమువారు. కిందివారు, డక్కలివారు ఒకరినొకరు అంటుకొనుట న్యాయమనియు, భోజనమువిషయములో తిన్నవారికితప్పులేదనియు తినవారికిమొప్పలేదని యుగ్రహించుట శ్రేయస్కరము.

మాదిగెవారితోకలిసిమెలసిమట్టికములుచేయు మాలవారికులబహిష్కారములుచేయుటచే మలమువారితో వేగలేక ఇతరమతములపాలగుచున్న కట్టడ్లారజూరుచున్నాము. పరమతములలోకలసినతర్వాత ఇప్పుడుమనవాండ్లను తమలో యున్నప్పుడుయెంతమనయిన్యాగూడదో తెలియుట.

ఆంధ్రజాతీయులలోను మాలవారలలోను గల పండుగలలోనిదగుబ్రతుకమ్మపండుగ మాదిగెవారలవలెంచుట చాలవిచారకరమైనవిషయము. కావున ప్రతిహిందూసోదరుడు మాదిగెవారిని బ్రతుకమ్మాట ఆడించుటకు ప్రోత్సహించవలెను.

ఆంధ్రజాతులలోను మాలవారలలోను పెండ్లికుమారుని పెండ్లికుమారెను గుఱ్ఱముపైకూర్చుండబెట్టి ఊరేగింపజేయుటవలె మాదిగెవారికిగూడదనియున్న మూఢపు ఆచారమును నిరసించవలెను.

విన్న జాతులలోని ఉపజాతుల అంతర్భేదములు తొలగించుటకు గోలకొండపత్రిక (సువర్ణితకు ౧౨ సోమవారము నాటిసంపాదకీయమును ఆదేశపాయలకిని అనుగ్రహించి విషయములన్నియుఆమలులోకి దెచ్చుబడు సహృదయ స్వజాతీయనాయకులందరిని కోరుచున్నాము.

హనుమకొండ	}	ప్రెసిడెంటు మన్నెల
౧౫—౭—౧౯౪౪	}	కులకట్టుసభ

—

నిజాం రాష్ట్రమున్నూరుకాపు మహాసభ

—

ఇన్ని సంవత్సరములతరువాత ఈమహాసభ జరుగ ప్రయత్నము మాకోటియువకబృందము దకెంతయో ప్రోత్సాహమును కలిగించుచున్నది. ఇట్టిమహాసభలు జయప్రదముగ జరుగుగాక యని నేను ఆశించుచున్నాను

ముత్తలమీద పేకసంగతియేదైనను, సంఘసభ్యులయెంతమా,తము సహాయోత్సాహమనుగూడదని నేను కోరుచున్నాను. మీమీఛేనా ఖి,వాయములను యిటువంటిసభలలో నిష్పక్షపాతముగా వెల్లడిచేయవచ్చును. సంఘాభివృద్ధికై చర్చించదగినవిషయములన్నియు బాహాటముగా చర్చింపబడుట యుక్తమైనవకాశము. అదృష్టవశాత్తున ఆంధ్ర, ఆంగ్లభాషాకోవిదులగ గానకోవిదసుందరము గారు అధ్యక్షులుగ వరింపబడినారు. వీరు సంఘములలోనుండుటవల్ల మంచిచికిత్సనొసంగ వగునని నమ్ముచున్నాను. మహాసభదిగ్విజయము గాజరిగి భేదాభిప్రాయము అంతరించి పురోభివృద్ధికై పునాదివేయుదురుగాక.

బాల, బాలికావిద్యాభివృద్ధికి మార్గములు మహాసభమూలమున నేర్పరచబడునుగాక.

మనలోనుండు పరిశుభ్రత యొక్క విశ్వాసమును ఏర్పరచబడునుగాక.

శుభాశుభకార్యములయందు చేయబడు అమిత వ్యయవృద్ధి నశించుగాక.

సంఘమువమేతబలమును భావమువిస్మరింప బడకుండుగాక

దినాదినాభివృద్ధి గాంచుచున్న యితరసంఘములతో పాటు మాసంఘముగూడ వృద్ధిమార్గాన్ని స్మరించునుగాంచుగాక

సంఘమునకు జెందిన ప్రతివ్యక్తియు మహాసభను జయప్రదముగాంచుటకు తోడ్పడుదురని నేను కోరుచున్నాను

ఇట్లు

వెంకటరత్నము

విలేఖకులకు సూచన

ప్రస్తుతవిషయమునకు సంబంధించని పోట్లాటలతో నిండిన వ్యాసములను ప్రకటించుకొనజాలము. పాఠకులు గుర్తింతురుగాక!

గో. సం.

గొల్లలు యాదవులా?

ఇటీవల ౧౩౪౪ ఫసలీ యిస్ఫందారునాటి గోలకొండ పత్రికలో, "గొల్లలు యాదవులా?" యను శీర్షిక క్రింద నొక వ్యాసము "క్షత్రియుడు" అను సంతకముతో ప్రచురింపబడెను. అందు [౧] యిటీవల కొందరు చదువు నేర్చిన గొల్లలు తమ పేర్లతుదిలో యాదవయను బిరుద మతికించుకొనుచున్నారు. అవియు. [౨] "గొల్లలను సచ్ఛూద్రులుగా లెక్కింపవచ్చును. వారు యాదవక్షత్రియులెట్లౌదురు" అనియున్నది.

పై వ్యాసకర్త, తాను నామరహిత క్షత్రియుడయ్యు. జిజ్ఞాసువుగ, గొల్లల యాదవత్వమును గూర్చి ప్రశ్నించుటయొంతయు ముదము నుకలిగించుచున్నది, యాదవత్వము నంగీకరించు నాధారములనేకరించి, లోకమునకు "యాదవ"యను పేరులచివర నేల యతికించుకొనుచుంటిమో నిరూపించుచు తద్వారా మాక్షత్రియత్వమును సాధించుకొనుచున్నాము. మా యాదవత్వస్థిరీకరణమునకు మున్ముందు గోలకొండపత్రిక యందలి పై వ్యాసమునకు దురువాత జాబులలో ప్రకటింపబడిన కొన్ని విషయముల పాఠకుల స్మరణకు దెచ్చుచున్నాము. ఏలనన మా ప్రత్యుత్తరము ప్రత్యేకసమాధానములకన్న సమిష్టిగ నుండుటయే యుభయత్ర సౌకర్యము.

౧౩౪౪ ఫర్వర్దీ ౨౩ గురువారంనాటి గోలకొండపత్రికలో "భోజరాజును పోతరాజుకెంత సంబంధమో గొల్లలకు యాదవులకంతే సంబంధము", "గొల్లలు గొల్లలే యాదవులు యాదవులే కాని యీకాలములో అందరు బ్రాహ్మణులైనప్పుడు గొల్లలు యాదవులగుట లోయేమి చిత్రము?" "ఒక గొల్లకూడ తన యాదవత్వమో క్షత్రియత్వమో లేక వైశ్యమో ఒకరికొకరుని నిరూపించరాదా!" అనికలదు

౧౩౪౪ ఫసలీ ఖుర్దాదు ౩ సోమవారము నాడు శ్రావణ రామమూర్తి పంతులుగారు యాదవులకడనుండివచ్చిన సమాధానము మాపుమ నవ్వానపరంపరలో వివరించి తమకు "గొల్లలయాదవత్వమునుగూర్చి తెలిసికొనగల వాక్కు" మ ధ్రువపరచుకొనియున్నారు. వీరింకను సమాధానము సిద్ధపరచుకొనుచు. గొల్ల నాయకులనుండి తగుసమాధానము వేదశాస్త్రపురాణ చారిత్రకప్రమాణములతో తెలిసికొనగోరుచున్నారు. ఇక్కడ తమజాబునకు శీర్షిక "శ్రీ ముఖ్యోపలాయనం" యని వ్రాసియున్నారు. శీర్షికను వ్యాసమునకును నెట్టిసంబంధము సాధ్యులకు గాన్పించదు. ఏలనన, శీర్షికాభిప్రాయము, మున్ముందుగారానున్న ఘోరాపదకు భీతిలి, వచ్చేటువారి తత్బుద్ధిమాంద్యతచే దప్పించుకొని పారిపోవుట. ఆబానంద త్తి యభిప్రాయమెందునులేదు: వీరిజాబు యితరులు వ్రాసిన వ్రాతను విమర్శించినచోట వాక్యమిది యప్రస్తుతము. కాని వారిశీర్షికకును లోని వ్రాతకును సంబంధములేదని మాత్రము యుల్లేఖించితిని, వారు భావకవులగుట వారి భావనాపరంపరలో శీర్షిక నిరర్థకమో సార్థకమో వ్యంగ్యము.

౨౩ ఫర్వర్దీ ౧౩౪౪ ఫసలీ పత్రికలోనిజాబు కడునింతగానున్నది. "భోజరాజు పోతరాజునకెంత సంబంధమో గొల్లలకు యాదవులకంత సంబంధ"మని అంటున్నది. ఈమహాశయునకు గొల్లలకున్న యాదవులకుగల సంబంధము విస్పష్టమై యున్నటులే తనయభిప్రాయమును తెలిపెను. గొల్లశబ్దంబు నర్థము తెలియని మన నామరహితమిత్రునకు యాదవసంబంధమెట్లు తెలియును. "ఏయత్వమో ఒకయత్వము" నిరూపించరాదా? యని ప్రశ్నించును. తమప్రశ్నకు సమాధానముగ "ఈకాలమునందందరు బ్రాహ్మణులైనప్పుడు, గొల్లలు యాదవులగుటలో నేమి చిత్రము" నిపుణకొక్కరు వ్రాయుచున్నారు. ఇదిమరియువిపరీతము. ఈ వ్రాతఫంగిని చూడ వీరు బ్రాహ్మణులో. లేక బ్రాహ్మణ్యమునకై నాస్తికులాడు యీ బ్రాహ్మణేతరులో వీరు తామెంత యుతేము నోకదాని వదలించిపగోరి మా యత్వము యాదవ సు స్థిరీకరింపనోపుటలో వీరికిగలయౌదార్యము ప్రశంసనీయము. భావకవిగారు వ్రాసినట్లు యాదవత్వ నిరూపణాయంత్ర యాదవ నామధారులమైయున్నది. ఈవ్యాసము చెందలేమిని సశేషముగా పురాణేతిహాసచారిత్రయులాధారముగా యాదవత్వ స్థిరీకరణము గావించుకొనుచున్నారము. జిజ్ఞాసువులు మా వ్యాసములంగని సముచ్ఛర్యములు వీనుపురణగా. రానున్న మా వ్యాసము గోలకొండపత్రికలో జూడుడు.

పోలంపీనయ్య యాదవ
హైదరఖానీపేఠ
సికిందరాబాదు

జిల్లాలవార్తలు

ఉమామహేశ్వరగ్రంధాలయ పునఃస్థాపన

సిద్దిపేట: — చైత్రబ॥౧

ఇచ్చట ఉమామహేశ్వరగ్రంధాలయమను పేర నొక గ్రంథాలయము దుందుభినామసంవత్సర శ్రావణశు॥ ౧౪ రోజున కొందరు విద్యాభిమానులచే స్థాపింపబడి మిక్కిలి ఉత్సాహముతో కొంతకాలము మాత్రమే పనిచేసి, సరిగా చందాలు వసూలుగాని కారణమునను, మరికొన్ని అనానుకూలములవల్లను నిలిచిపోయియుండెను. అగ్రంధాలయమున గ్రంథములప్పుడు సుమారు ౮౦౦లుండెను. స్థానికమహాశయులు కొందరు తాము తీసుకవెడలిన గ్రంథములను: చిక్కబట్టుకొనుటచేతను గ్రంథాలయస్థాపనకాలమునవున్న ఉత్సాహము తమపరిలేనందున గ్రంథములసంఖ్య చాలవరకు తగ్గిపోయి ౪౦౦ మాత్రమే మిగిలి, ఇప్పటియువజన మనోరంజకములగు పుస్తకములు ౧౦౦ మాత్రమేకలవు.

ఈపుస్తకములు ఒకబీరువాయందుంచబడి శ్రీయుతగట్టెపల్లి నాగమల్లయ్యగారి స్వాధీనమువనుండెను. కొన్నిదినముల క్రిందట శ్రీయుతములగు అప్పయ్యగారు, వకీలు నాగభూషణముగారు దీనిని యుద్ధరించుటకై యత్నముచేసి తుదను విసుగుజెంది విఫలమనోరథులై ఉద్దేశమును మానుకొనిరి. సుమారు పదివేలజనసంఖ్యగలిగి, మెదకుజిల్లాయందు వ్యాపారమునందును, నైజామురాష్ట్రమునందు పట్టు, ఇత్తడి, వెండి పనులయందు ఉద్దులేనిఇట్టిప్రదేశమునకొక గ్రంథాలయము స్థాపింపబడకుంటుండెనేమో లేక గోలకొండపత్రిక ౫౬వ సంచికయందెవరో విద్యాభిలాషులు దీనివిషయమై చర్చించినందువల్లనో లేక నాటకై పెకయు గలిగిన విద్యార్థిమానమో ఇచ్చట కొందరి యువకులకు మరల గ్రంథాలయపునఃస్థాపనోద్యమము గలిగె. జీర్ణగ్రంథాలయ గ్రంథములను శ్రీయుత గట్టెపల్లి నాగయ్యగారియొద్దనుండి తెచ్చి ముందు గ్రంథాలయస్థాపనకు ఉచితముగా సదనమిచ్చిన శ్రీయుత సూర్నీలాంగారి ధర్మశాలయందే శ్రీయుత పాంపాటివెంకట్రాంగారు, వెజుగాము వీరేశలింగంగారు, వకీలునాగభూషణంగారు, కొమురవెల్లిబోగయ్యగారు మొదలగువారు నేడు పునరుద్ధరణ గావించిరి. పునరుద్ధరణను కొందరభిమానులు విరాళములనొసంగిరి. మొత్తము రూ ౧౫ వరకు వసూలయ్యెను.

మరికొందరు ఆవసర వస్తుసహాయ మొసంగిరి. పత్రికలను కొందరు దాతలు ఉచితముగనిచ్చుచున్నారు. కొందరు మహానుభావులు, విద్యాభిమానులు, గ్రంథముల సహాయము చేసిరి.

హత్యలు! హత్యలు!

పర్భనిజిల్లాలోని గంగాఖేడు గ్రామములో మహాప్పడ అనువాడు గుండప్ప అను యువకుని గొడ్డలితో కొట్టిచంపెను. రక్షకశాఖవారు కార్యాచరణ జరుపుచున్నారు.

పర్భనిజిల్లాలో గోరేగాంవ్ తాలూకా బాయల్గాంవ్ అనుఊరిలో దేవోబా అనువాని నెవరో గొడ్డలితో కొట్టిచంపి శవమును బావిలో పారవేసిపోయిరి. కార్యాయి జాబితా ప్రకారము చేయుచున్నారు.

నల్గొండజిల్లాలోని కంచెర్లపల్లి గ్రామములో చేగీ అను స్త్రీ పెద్దిగాడుఅను పురుషునితో సంబంధముండి, కలహమురాగా, అతడు చేగిఇంటిలో జొరబడి కత్తితో కొట్టిచంపెను.

కరీంనగర్ జిల్లా ధర్మపురి తాలూకా కట్లైదులో పిల్లల మఱ్ఱిపుల్లేలా అనే ౧౨యేండ్లపిల్ల పీరీలమాకటకు గాను పోయి తిరిగి ఇంటికిరాలేదు. ఆపిల్ల మెడలో కొన్ని ఆభరణము లుండెనని పిల్లరానందున వెతకగా ఒకబావిలో అపిల్లశవము దొరికెను. జాబితా కార్యాయి జరుగుచున్నది.

మెదకుజిల్లాలోని సుల్తానాబాదులో కిన్నబావి కిష్టయ్యను ఎవరో కత్తితో కొట్టిచంపినారు.

వర్సంపేట చెన్నరావుపేటలో జొట్టెలింగము అను యువకుని పీకకోసి ఎవరో చంపివేసినారు!

కరీంనగర్ స్టేషనుసమీపమున రానీకల్లులో జయలక్ష్మిఅను స్త్రీని యెవరో కొడవలి దెబ్బకొట్టగా ఆమె తక్షణమే మరణించెను.

గుల్బర్గాషరీఫ మహాపూర్ మూడపల్లిలో భీమ్సా అనువాడు రాజాసాబ్ యొక్క గృహిణితో సంబంధముండుటవల్ల రాజాసా మహబూబ్ సా ఖాసీంసా! అనువారు కలసికొట్టిరి అందువల్ల అతడు చనిపోయినాడు.

ఇంక కొందరు గ్రంథములనొసంగ సంసిద్ధులైయున్నారు. గ్రంథాలయ పునరుద్ధారణమహోత్సవసభ ఒకవారములో జరుపుటకు మహావైభవముగాఁ జేసి, పురజనులనందరిని ప్రోత్సహించుచున్నారు. ప్రస్తుతము నేటినుండియే చందాలను చేర్పుటకు యత్నము చేయుచున్నారు! పౌరులుకూడ వీరియుద్దేశమును కనుగొని తగుచందాసహాయము చేసి, ఎప్పటికి యువకులు గ్రంథాలయము నిర్వహింతురని నమ్ముచున్నాను.

ఇట్లు
ఒకభాషాభిమాని

ప్రజా గ్రంథాలయములకు ప్రభుత్వ సహాయము చేయుట

ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు

[స్వకీయవిలేఖరి]

గారిపల్లి: ౨౨-౨-౪౮:—

ఖమ్మంలో జరిగిన తృతీయాంధ్రమహాసభలో వంగీకరించిన గ్రంథాలయములనుగూర్చిన తీర్మానములో బరోడా సంస్థానములో వలెనే ప్రజాగ్రంథాలయములకు ఆసంస్థాన ప్రభుత్వమువారు సహాయము చేయుచుండినట్లు యీరాష్ట్రములో గూడ ప్రజాగ్రంథాలయములకు సహాయము చేయుటను మ. ఘ. వ. మనని జాం ప్రభుత్వమువారిని ప్రార్థించియుండుట యందరెరిగిన విషయమే. ప్రజలయొక్క సహజానురాగముగల మన ప్రభుత్వమువారిప్పుడు పైతీర్మానానుసారము ప్రజాగ్రంథాలయములకు సహాయము జేయుటను ఆలోచించుచున్నారు. దీనికొరకు గ్రంథాలయములనుగూర్చిన వివరములకై కరీంనగరముండి ల్లాధికారిగారు కరీంనగరంజిల్లాలోని తహసీలుదారులకు వ్రాసియున్నారు. వారుతహసీలుకు పంపిన మురాసిలాలో గ్రామముపేరు, గ్రంథాలయముల సంఖ్య, గ్రంథముల సంఖ్య — పీటినిగూర్చి వివరములు కోరబడినవని తెల్పుచున్నది. తృతీయాంధ్రమహాసభవారి తీర్మానానుసారము గ్రంథాలయములకు సహాయము చేయువిషయము ఆలోచనలో నున్నది. కావున నైవివరములనుగూర్చి సదరుకు తెల్పవలసియున్నది కాబట్టి అవివరములు కోరబడుచున్నవని మురాసిలాలో చెప్పబడియున్నట్లు తెలియుచున్నది.

ఇతరజిల్లాలకుగూడ ఆజ్ఞ, లుపోయియుండవచ్చునని యూహింపబడుచున్నది.

తహసీలుదారుగారలు ఈయాజ్ఞనెట్లు పరిపాలించెదరో తెలియదు. కొన్ని తాలూకాలలో తహసీలుదారుగార్లు గ్రామాలలో గ్రంథాలయములున్నవి, లేనిది విచారించవలెనే తనకుతోచినట్టు వ్రాసిపంపుచున్నారని తెలియుచున్నది. తహసీలువారట్లు అశ్రద్ధ చేసిన ప్రజలైనను వారిదృష్టికి దెచ్చి శ్రద్ధగలుగజేయుటకు ప్రజ కీవిషయము తెలియనే తెలియదు ఇప్పటికే వారిజవాబులు పోయినట్లు తెలియుచున్నది. ఇప్పటికైనను అలక్ష్యము చేయక మా యాంధ్రసోదరులు తమతమగ్రామములలో నున్న గ్రంథాలయముల యునికి దరకాస్తుల ద్వారా తహసీలువారికి తెలుపుట అవసరము:

ఈవిషయమును త్వరలో పరిష్కరించి గ్రంథాలయములకు సహాయము చేయుటను దయామయులగు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాము.

పంటలులేక పస్తుండు రైతులు

పట్వారీల అన్యాయము

జమాబందిలో తాలూక్దారుగారి న్యాయము

మహబూబునగరంజిల్లానుండి ఒకవిలేఖరి వ్రాయుచున్నారు — ఆజిల్లాలో చేరిన నాగరకర్నూలు తాలూకాలో జమాబందిలో పట్వారీలు రైతులపయిని రావలసిన బాకీలు తామే దిగమ్రింగిన ఆనేకములగు అన్యాయములపై రకములను ఖాయము చేసియుండినవనియు, కాని తాలూక్దారుగారు జమాబందిచేయుటవల్ల బీదరైతులు యీ అన్యాయభారమునుగూర్చి మొరపెట్టుకొనగ దయామయులగు తాలూక్దారుగారు అటన్యాయపురకములన్నింటిని మాఫీచేసిరనియు తెలియుచున్నది.

ఆదేజిల్లాలో చేరిన అమ్రాబాదు తాలూకా తహసీలు జమాబందిలోకూడ పట్వారీలుబీదరైతులపయిని ఇటులే అన్యాయరకములను వేసియున్నారని యుతాలూక్దారుగారే యీ జమాబందికూడ జరిపినచో తమభారము పోగలదనియు రయితులు ఆశతో నున్నారు. ఆతాలూకాలో యీసంవత్సరము పంటలు లేక రయితులు ఉపవాసము కూడ జేయవలసివచ్చినదట. అసలు పన్నాకట్టలేక పోయినవారు పట్వారీరకాలెట్లు కట్టగలరని ఖిన్నులగుచున్నారు.

పిడుగుబడి మరణించుట

అచ్చంపేట సమీపమునందున్న వనపర్తి సంస్థానపు యిలాకా లింగపట్టణమను గ్రామములో ౘ. ౧౫ ఖుర్దాదు ౧౩౪౮ నాడు గొప్పవర్షము కురియుచుండగా మగ్గుమగ్గోల్లు ఒక చెట్టుక్రిందికి వెళ్ళిరి. పిడుగు పడి ఒకడు మరణించెను. తక్కిన యిద్దరికి గొప్పగాయములాయెను. వారు బ్రతుకుటకు కష్టముగా లేదని, అచ్చటివిలేఖరి వ్రాయుచున్నారు.

ఆంజనేయ రథోత్సవము

కొట్లాటలులేకుండ జరుగుట

సుల్తానుల్ ముల్క్ గారి సాయిగాం యాలాకాలంగు తాలూకాలో శ్రీ ఆంజనేయుల వారి రథోత్సవము నిరర్విఘ్నంగా జరిగినది. ఈయుత్సవమునకై నిజాం బాదు పంచాయతీదారు (అవ్వల్ తాలుక్దార్) గారు వచ్చియుండిరి. మరియు గుల్బర్గానుండి జిల్లా రక్షకశాఖ మొహతెమీమ్ గారు వచ్చియుండిరి. రక్షకశాఖవారి సేవలుడు వలస్తు యేర్పాట్లు గావించిరి. ఉత్సవము యేవిధమైన కొట్లాటలు లేకుండ జరిగినది.

రాళ్ల వర్షము

(ఒకవిలేఖరి)

సిద్దిపేట తాలూకాలో చేరిన కొండపాక గ్రామములో ౘ. ౧౫ ఖుర్దాదు ౧౩౪౮ తారీఖున పెద్దవర్షము కురిసెను. మరియొక తడవు చిన్న గచ్చకాయల ప్రమాణగల రాళ్ళుపడి వేసంగిపంటపయిరులకొరకు దున్ని భూమి పాలయ్యెను. దీనివలన జనులకు యెక్కువ నష్టము కలుగకున్నను, ముందుముందు కాలము యెటుండునోయను భీతావహము యేర్పడినది.

శ్రీరామోత్సవము

ఇదేగ్రామములో యువనామసంవత్సర చైత్రశు|| ౩ ఆదివారము శ్రీరామస్వామి రథోత్సవము జరిగెను. భజనలు ఉత్సాహముతో జరిగినవి. చైత్రశు|| ౫ రోజు ఉత్సవము ముగిసెను.

జాగీరులలో మాఫీ

భూమిపల్లిజాగీరు మరియు మెదకు తాలూకాలోని లింగంపల్లిజాగీరుకు యీరెంటి జాగీర్దారగు మౌల్వీ ఖాజీమీరును హమ్మదు అన్వర్ అలీసా|| గారు తమజాగీరులలో మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానా ప్రకారము ౧౩౪౭ ఫ. ఖరీఫ్ కిస్తుల లో రూపాయికొక్కింటికి రెండుఅణాల చొప్పున మాఫీ దయచేసినారని తెలియుచున్నది.

మౌల్వీ సయ్యదుఅలీఖాన్ సా|| జాగీర్దారుగారు తమ జాగీరగు వరంగల్ జిల్లాలోని మాటూరులో ౧౩౪౭ సంవత్సరపు ఖరీఫు, ఆబీకిస్తులలో రూపాయికొక్కింటికి రెండణాల చొప్పున పన్ను తగ్గించినారు.

హన్మకొండ వార్తలు

యువరాజుగారు

యువరాజుగారు హన్మకొండలో యున్నంతకాలము ప్రతిదినము సాయంకాలము వేటకేగి తెంపు సాయంత్రమునకు హన్మకొండ కరుదెంచుచుండిరి.

వర్షము

ఈమధ్య హన్మకొండలో చక్కనివర్షము కురిసినది. ఉష్ణము చే కొంతయుష్ణము తగ్గినది.

ప్రాచీనవిర్మాణ సంరక్షణశాఖ

ఇంతవరకీశాఖ ఓరుగల్లుదుర్గములో గొంతపరిశోధన అక్కడక్కడ త్రవ్వటపని వారంభించియుండిరి. వేసవికాలమగుటచే కార్యక్రమము విలపబడినది. వర్షాకాలములో మరల పరిశోధన కార్యమారంభమగునని తెలియుచున్నది. జరిగినపనివారి శ్రద్ధదృష్టితో నిలకించిన అత్యంత ప్రాముఖ్యమయినది. కాకతీయసామ్రాజ్యము నాటి వనకోస్తకళిల్పకారుము బయలుపడుచున్నది. స్వయంభూదేవాలయమును అలయము బయలుపడియున్నది. ఇందలిశిల్పము వీక్షణీయము.

లవకుశ

ఈమధ్య నే వరంగల్లులో లవకుశటాకీఫిలిం ప్రదర్శింపబడినది.

రైలుక్రిందబడి చచ్చుట

గుల్బర్గాజిల్లాలో సావళ్గీస్టేషన్ వద్ద రెలుపట్టాలపయిని ఒకపీనుగబడియుండగా ౧౩-౧౫ ఖుర్దాదుతేదీలలో పూరీ నుండి వచ్చు సామానురైలుబండిడ్రైవరు చూచెను. అప్పటికే వద్ద యిద్దరుయువకులు నిలిచియుండిరి. పోలీసువారు అయిద్దరుయువకులను విచారణకై పిల్చియుంచిరి. విచారించగా ఆశవముయొక్క పేరు బాడ్రెక్రిందబడి చచ్చిన మహబూబుసా|| అనుయువకునిదని తెలియవచ్చుచున్నది. చనిపోయిన వ్యక్తి పండ్రికి అయిదువ్వు పుమువకులపయి అనుమానము లేనట్లు తెలిసినది. మహబూబుసా|| కొందరువ్వే హితులతో సావళ్గీజాతర చూచుటకై వెడలియుండెను. తిరిగి గుల్బర్గానుండివచ్చునపుడు దారిలో బోగ్గాదివద్ద రైలుబండి తరినితలపయి పోయియుండవచ్చును.

పోలీసువారును పంచునామా అనంతరము ఆయువకులిద్దరును నిర్దోషులనియు, చచ్చినవాని వద్ద పోయినవస్తువులు గనుక ఆ కేసులో ఏ సమాధానము సంభవించియుండునని యు తనిఖీచేయించి త్రవ్వించి మళ్లొని శవమును దహనసంస్కారము తండ్రిచేత చేయించిరి.

మోటరు ప్రమాదములు

వంశపారంపరసబ్ ఇన్స్పెక్టరు గౌస్ సమీపములో యిబ్రాహీంఅలీఖాన్, మహబూబుఅలీఖాన్ గారలు మోటారుకారులో హుమ్నాబాదుకు వెళ్ళుచుండిరి. హైదరాబాదునగరములో మొండిబజారుదిక్కున హిందూయువకుడొకడు ఆనేమోటారుక్రిందబడెను. మోటారుకారును పోనిచ్చుచుండెను. కాని వేగముగాపోవుచుండగా తల్లక్రిందైపడిపోయెను. మోటారు తేయిబ్రాహీంఅలీఖాన్ నడుపుచుండెను. మహబూబు అలీఖానుకు అధికముగా దెబ్బలు తగిలినవి. పైసంగతులను రక్షకశాఖవారు పట్టుకొని విచారణచేయుచున్నారు.

ఈతనేర్చుటలో ప్రమాదము

నల్లగొండ పోలీసుస్టేషన్ సమీపములోని మొహమ్మదు సమీపమునందు పెల్లగొండరలో పోయినదివ్యగాని కివర్షాకాలమునే యువకుడు నడుముకు తాడుగట్టి ఈతనేర్చుచుండగా నిడివలోనుండి త్రాడు జారిపోయి నాయుబుద్దిగాడు నీళ్లలో మునిగి చచ్చిపోయెను.

దొంగతనము

ఒకస్త్రీ పచ్చిబాలింతగా పిల్లవానిని దారిలోపారవేసిపోయినది.

హత్యలు!

కరీంనగరజిల్లాలో ఘోడావాడీ షరీఫులో ఒకయువకుని ఎవరోచంపి చెరువుసమీపములో వున్న దూమిడిత్రోవలో పారవేసిపోయినారు.

నిజామాబాదుజిల్లా దిచ్పల్లి క్వారంలో లింగా అను వాడు కాపురముచేయుచుండెను. అతని భార్యపేరు పోచీయను స్త్రీ మహమ్మదీయుడగు జమాల్ మహమ్మదుతో పొనిటంటవ సమపోకానపఖర్ తో ఆఖరు విషయము చూడి చెప్పగా జమాల్ మహమ్మదు లింగా అనువానిని కత్తితో పొడిచిచంపెను.

మోటరుప్రమాదము

ఔరంగాబాదుజిల్లాలో కుమ్హార్ వాడీలో ఒకడు (శంకర్ మహోహర్) కుమ్హార్ వాడీవీథిలో మోటారు కారునుపడుచుండగా మురళీధర్ అను ౫ సంవత్సరముల పిల్లవానితో ఢీకొనిచ్చినందున పిల్లవాడు తక్షణమే చచ్చెను.

మహబూబునగరుజిల్లా దేవరకొండలోని సట్టఖానాపూర్ లో ఒకస్త్రీని ఎవరోచంపి దానిసొమ్ములు దొంగలించినారు.

మోటరుప్రమాదము

జలాలీపుర్ మొహల్లాలోని ఒకమోటార్ డ్రైవరు ఒకశాంతిరావను ౬ సంవత్సరముల పిల్లతో మోటరుపడిపోనిచ్చినాడు. అటనే పిల్లమరణించెను.

గోలకొండ పత్రిక
శ్రీయువనామ సం॥ చైత్ర బ॥ ౧౫
గు రు వా ర ము

ఆయుర్వేదము — మనము

మనము —అనగా నిజాంరాష్ట్రవాసులము ఆయుర్వేదమన నేమో యెరుగము. అనేకులు యూనాని పేరువిన్నారు; కాని ఆయుర్వేదముపేరు కూడ వినినవారుకారు. కాని వైద్యము మాత్రము పల్లెలలో విశేష భాగము ఆయుర్వేద వైద్యమే. ఈపల్లెలలోని వైద్యులమూలమున మన ఆయుర్వేదము కొంతవర కపకీర్తి పొందియున్నది. కారణమేమన మంచి వైద్యులు పల్లెలలోలేరు. ఏ బసవరాజీయమో, ఏవస్తుగుణ దీపికనో, యే చికిత్సాసారమునో, ఏ అనుభవ వైద్యము నో నాలుగు పుస్తకములు చదివి, నాలుగు గోలీలు వద్దనుంచుకొని వైద్యము చేయువారు చాలమంది గలరు. ఇందుచేత తెలియనివారు ఆయుర్వేద వైద్యముమంచిది కాదనుచుందురు.

వైద్యులలోపము వైద్యలోపముకానేరదు. మన రాష్ట్రములో యూనాని వైద్యులుకూడ చాలమంది కలరు. వారునతిబ్బెఅక్బరి, ఇలాజుల్గుర్బాలవంటి యొందు రెండు గ్రంథములు చూచికొని వృత్తిని సాగించుచున్నారు. అట్టివారి మూలను జూచి యూనానీవైద్యము చెడ్డదన వచ్చునా?

అస్సలువిషయము అలోచించిచూచిన ఆయుర్వేదమునకును,యూనానీకిని,అవినాభావసంబంధముకలదు. ఆయుర్వేదము ముద్దుబిడ్డయే యూనానీ అనచెల్లును. ప్రాచీనములో అరబ్బులు పార్శీలు, తుర్కలు హిందువులవద్ద వైద్యమును నేర్చినట్లు నిదర్శనములు చాలకలవు. కితాబుల్ ఫెహిరిస్తు గ్రంథకర్త హాజీకలీఫా (క్రీ. శ. ౧౦ వ శతాబ్దమువాడు) వ్రాసినదేమనగా— ఖలీఫా హారూన్, ఖలీఫామన్సూర్ గార్ల ఆజ్ఞచే అనేక హిందూ వైద్యగ్రంథములు (Materia medica, therapeutics) అరబీభాషలోనికి తర్జుమాచేయబడెను.

మంఖుడు అను బ్రాహ్మణునిచే సుశ్రుతము అరబీలోనికి తర్జుమాచేయబడెను. హారూను రషీదు ఖలీఫా కొకవ్యాధియను చాలయపాయకరమగు జాడ్యము సంభవింపగా ఈ మంఖుడే ఎవరిచేతను కానట్టి యారోగచికిత్సనుచేసి అతనికి బాగుచేసెను. అపై యీమంఖునిమీద ఖలీఫాకు అత్యంతాభిమానము కలిగెను. వెంటనే మంఖుడు దవాఖానా సర్కారేఆలీపైన డైరెక్టరు గా నేర్పాటుచేయబడెను. హిందూ నక్షత్రశాస్త్రము ఆల్జిబ్రా, వైద్యము చాలశ్రద్ధతో అరబ్బులు ఈ ఖలీఫాకాలములో నేర్చుకొనిరి. మరియు అనేక హిందూపండితులను ప్రార్థించి వారిని తమదేశములో నిలిపికొని ఖలీఫాలు తమబోధకులనుగా ఏర్పాటుచేసికొనిరి. మునల్మానువిద్యార్థులును హిందూస్థానములోని వైద్యాలయములలో హిందువులవద్ద చాలశ్రద్ధతో భక్తితో వైద్యశాస్త్రము నభ్యసించుటకు పుట్టలు పుట్టలుగా నేటేట వచ్చుచుండిరని సర్. ప్రఫుల్లచంద్రరాయ్‌గారు తమ గ్రంథములో వ్రాసినారు. ఈనాడు మన తెలివితక్కువతనముచే యూరోపులో నాలుగేండ్లుండి నాలుగుముక్కలు చదువుకొనివచ్చిన విద్య పరిపూర్ణమైనదని మనమనుకొన్నట్లుగాక ఆనాడు అరబీ ఫారసీక దేశములందలి మునల్మానులు చాల భక్తితో శ్రద్ధతో ఆతురతతో హిందువుల వద్దకువచ్చి నేర్చుకొని పోవుచుండిరి.

సులేమాన్ అను యాత్రికుడు విజయనగర సామ్రాజ్యమును జూచి విజయనగర పట్టణరాజములో అనేకులగు అరబ్బులు వైద్యాలయములో పనినేర్చుటనుజూచి వర్ణించియుండెను. ఇట్లు ఆయుర్వేదమునకును యూనానికిని చాలసన్నిహిత సంబంధముండెడిది. కాని కొందరు దుష్టరాజుల మూలమున క్రమేణ యీసంబంధము దూరము య్యెను: అన్యోన్యప్రేమలు మాసిపోయెను. హిందూమునల్మానులలో ద్వేషములు ప్రబలెను. సుమారు ౩౦౦ సంవత్సరములనుండి యీరెండును వేరువేరు మార్గములబడెను.

ఆయుర్వేద వైద్యము చాలచౌకయైనట్టిది. పాశ్చాత్యవైద్యము మనకుతగనిది. అదిమనకుసరిపడనిది. చలిదేశములవారికి పనికివచ్చినది. ఉష్ణదేశములవారికంతగా పనికిరాదు. పైవిదేశముల నుండి దిగుమతియైన మందులు చాలఖరీదు అవే మనదేశములో సిద్ధమైన చౌకగానుండును. అయినను ఫలితముతక్కువ. పాశ్చాత్యవైద్యులు బాగుచేయని జాడ్యములు ఆయుర్వేదవైద్యులు బాగుచేసినట్లు ఏనగరములో విచారించినను గొప్ప గొప్ప డాక్టర్లే ఒప్పుకొనగలరు. జర్మను డాక్టరు ఆయుర్వేదమునుచూచి ఆశ్చర్యపడినాడు. ఏమి ఇంతచౌక, ఇంతగుణము, ఇంతశ్రేష్ఠత దీనికెట్లబ్బెనని అనేకపండితు లభిప్రాయపడినారు.

అట్టి వైద్యమునకు, వైద్యశాలలు లేవు, వైద్యాలయములులేవు. ఉన్నవానికి ప్రభుత్వాదరణమునున్న. మనరాష్ట్రములో యూనానీకి గత సంవత్సరము ౨౦ లక్షల ప్రభుత్వమువారిచ్చినారని బొంబాయి మునల్మాను అభినందించి సభలో తీర్మానములుచేసిన వార్త ప్రకటించి యుంటిమి. కాని ఆయుర్వేవైద్యమట్టి నోము నోచుకొనలేదు. అనేక తాలూకాలలో యూనానీ వైద్యాలయములుకలవు. హకీములకు మంచిసాయముకలదు. నగరములో యూనానీవైద్యశాల కలదు. కాని అనేకసంవత్సరములనుండి ఆయుర్వేదవైద్యమునకు కనిష్ఠమొక్క కళాశాలయైన యుండరాదాయని ప్రజలు ప్రార్థించుచున్నారు, కాని యింతవరకు రూపముదాల్చలేదు. ఈ ఆయుర్వేదమును ఉర్దూలోసంగ్రహించివ్రాయించి యూనానీ వైద్యాలయములోనే ఒకపాఠముగా నేర్పాటు చేయనెంచుచున్నారని ఒకవార్త విని యుంటిమి. అదేనిజమైన అట్లుచేయుటకన్న ఊరకుండుటమేలు. చరక సుశ్రుతములను ధన్వంతరిని వాగ్భటాది ప్రచండ గ్రంథములను సుమారు ఒకవేయివరకు వైద్యగ్రంథరాజములు సంస్కృతములో తెనుగులోనుండగా వాటిసారము ఉర్దూలోవ్రాయుట బ్రహ్మదేవుని తరమా! అతనిపుట్టించినవాని తరమా! ఆయుర్వేద గ్రంథములను సంస్కృతములో దేశభాషలద్వారానే నేర్పవలసి యుండును.

ఇప్పుడు చెప్పబోవునదేమన సుల్తాను బాజారులో శ్రీ యువరాజుగారి సిద్ధహస్తముచే ప్రారంభింపబడి నెలకుసుమారు ౭౦౦౦మందికి— విశేషముగా—సుచితముగా మందిచ్చి జాతిమతవిరక్షితలేక సేవజేయుచుండిన వైద్యమండలివారిని ఎంతప్రశంసించినను అతిశయోక్తి కానేరదు. వారు చేయుచున్నకృషి ప్రభుత్వదృష్టి నాకర్షింపవలసియున్నది. యూనానీకన్న ఆయుర్వేదముల కే గ్రామములందంతటను విశ్వాసము హెచ్చు. ఈవైద్యమునకు యూనానీకిచ్చినట్టిసహాయమైనా ఇచ్చుట చాలఅవసరము. బ్రిటిషిండియాలో సహితమిప్పుడీవైద్యమునకు చాల ఆదరణము కలుగుచున్నది. అనేక మునిసిపాలిటీలుచాల సాయపడుచున్నవి.

మనరాష్ట్రములో ముఖ్యముగా విద్యాధికులైనవారు ఈసుల్తానుబజారు వైద్యాలయమును చూచితీరవలెను. అచటి వైద్యులకు మంచిప్రోత్సాహమీయవలెను. వారిచేతనే అవసరమైనతావులందు చికిత్సలు చేయించవలెను. ప్రభుత్వసహాయమిప్పించుటకును గట్టిప్రయత్నము చేయవలెను.

—

స్థానిక వార్తలు

ఆర్యసమాజ వార్షికోత్సవము

ప్రతిసంవత్సరము హైదరాబాదులోని హిందువులకు ఆర్యసమాజవార్షికోత్సవమొకగొప్ప పండుగగ పరిణమించినది. ఎప్పటివలెనే దేవడీనుబాగు వార్షికోత్సవమునకై మిక్కిలి దివ్యముగ అలంకరింపబడినది. విశాలమైన పెండాలు వేదమంత్రములతోడను, విశ్వద్ధి... ములతోడను, వివిధవర్ణముల కాగితములతోడను అలంకరింపబడిన ఉపన్యాసవేదిక, ఉపన్యాసవేదికను నాలుగువైపుల వేసినవేల సభాసదులు మిక్కిలి విశాలముగను, ఉత్సాహవంతమైన శాంతముతోడను, గూఢమైన వ్యాఖ్యానములు వినుచుండుటయు చూడ ఎంతో నేత్రోత్సవముగనుండెను. హిందువులపక్షమున జరుగు ఏసభయు నింతమంది ప్రేక్షకులను ఆకర్షించదు. హిందువులకు తమధర్మముపైగల ప్రేమ ఈసభాసందర్భమున ప్రకటింపబడుచుండును.

నిన్నటి ఉదయమునుండి హవనము, కీర్తనము, భజనలతో వార్షికోత్సవము ప్రారంభింపబడినది. సాయంత్రము సూర్యసిద్ధాంతరత్న, సంగీతరత్న, తర్కశిరోమణి ఇత్యాది బిరుదాంకితులును, ఆర్యసమాజఉపదేశకులునునగు డాక్టరు ... జబహాదరుగారు మిక్కిలి గంభీరమైన శైలిలో వైదికాదర్శములనుగురించియు, వైదికధర్మముయొక్క ప్రాముఖ్యతనుగూర్చియు ఉపన్యసించి సభ్యులను ఉత్సాహపూరితులఁజేసిరి.

వీరి యుపన్యాసము ముగిసినపిదప స్థానిక ఆర్యసమాజ అధ్యక్షులగు పండిత వినాయకరావు విద్యాలంకారుగారు అప్పుడు ఉపన్యసింపబోవు డాక్టరు బాలకృష్ణ ఎం. ఏ. పి.ఎచ్. డి. గారిని సభాసదులకు పరిచయము గలిగించుచు శ్రీబాలకృష్ణగారు గొప్పవిద్వాంసులనియు కొల్హాపూరులోని కాలేజీకి ప్రిన్సిపాలుగనున్నారనియు వారు అనేకవిదేశములలో సంచారము చేసి వైదికమతప్రచారమొనర్చిరనియు, వారు లండనులో మూడుసంవత్సరములుండి అక్కడ ఆర్యసమాజమును స్థాపించిన కార్యశూరులనియు, వారు హైదరాబాదుకు విచ్చేయుట ... అదృష్టమనియు, వారి ఉపన్యాసములు వినుట మనకందరకు గొప్పభాగ్యమనియు చెప్పి శ్రీ బాలకృష్ణగారిని ఉపన్యాసము ప్రారంభింపగోరిరి.

డాక్టరు బాలకృష్ణగారు "ఆర్యసమాజకార్యము"లను గురించి వివిధదేశములలోని మతవాతావరణమును వివరించుచు ఆర్యసమాజము నేటి అంతర్జాతీయము; ... రూపమున మిక్కిలిచక్కగా ఉపన్యసించిరి. సుమారు తొమ్మిదిగంటలకు శాంతిపాఠముతో నిన్నటిరాత్రి కార్యక్రమము ముగిసినది.

సంయుక్తప్రాంతములోని సికింద్రాబాదు గురుకులాచార్యులగు శ్రీపండిత దేవేంద్రనాథ శాస్త్రి, డాక్టరు బాలకృష్ణ ఎం. ఏ. పి ఎచ్. డి గార్ల ఉపన్యాసములు జరుగునని నిన్నటిసభలో ప్రకటింపబడినది.

—

రాములవారి సేవకు ముసల్మానుల ప్రతిఘటనము

అమీను సా॥ నేర్పువల్ల సేవ సాగుట

హైదరాబాదు ౨౬-౭-౧౩౫౪
[ఒక విలేఖరి]

శ్రీరామనవమి పండుగలు అయిన తర్వాత ౯ చైత్ర శు॥ ౧౪ బుధవారమునాడు రాత్రి మహీంద్రాబాదు శ్రీరామస్వామివారి సేవ చేయబడెను. రాత్రి ౯ - ౧౦ గంటలవేళ ఆసేవ పత్తానుపేటలో పోవుచు ఒక మసీదు సమీపమునకు బాజాలతో వచ్చెను. అక్కడ ౧౦ - ౧౫ మంది ముసల్మానులు లాఠీలతో సేవను ముందుకు సాగనియ్యలేదు. హిందువులు ఇదివరకు కొంత కాలమునుంచి యిట్టి సేవ యీ మసీదు యెదుటగుండా పోవుటమామూలైయున్నది. కాబట్టి యీ సంవత్సరము క్రొత్తగా అటంకపరచుట న్యాయము కాదనిరట. ఆప్రాంతమున అధికారముగల అమీన్ సా॥ గారు వచ్చి బాజా వాయించకుండా సేవనుపోనిమ్మటను ముసల్మానులను అడుగగ వారు వెంటనే బాజాలను వాయించరాదని సేవను ముందుకు పొగనిమ్మటకు సమ్మతి తెలిపిరి. తుదకు ఎట్లో అమీన్ సా॥ బాజాలను నిలిపివేయించి సేవను నడిపించిరి. అమీను సా॥ సాయము లేనిచో సేవ లోనుండువారి తలలు పగిలియుండెడివని జనులనుకొనుచున్నారు.

గ్రంథ నిషేధము

"నిజర్ హైదరాబాదు" అను గ్రంథము ప్రభుత్వమువారిచే నిషేధింపబడినటుల తెలియుచున్నది. పోయినసోమవారమునాడు నగరరక్షకశాఖవారి కార్యాలయమునకు ఆపుస్తకము యొక్క ప్రతులు కట్టలు కట్టలు వచ్చినవని తెలిసినది. పోలీసు శాఖవారు ఆపుస్తకములన్నిటిని జప్తుచేసిరట.

జిల్లారక్షక శాఖాధ్యక్షునికి విందు

నగరరక్షకశాఖ నాయబ్ కొత్వాలుగారగు కర్నల్ మహీంద్రయార్జంగు బహద్దరుగారి స్వగృహమునందు జిల్లారక్షకశాఖదర్ శాఖలగు మిస్టర్ జే. యి. అరంస్ట్రాంగు గారికి విందొసగనున్నట్లు తెలియుచున్నది.

రాకపోకలు

గుల్బర్గాజిల్లా సూబేదారుగారగు మౌల్వి అజీజుద్దీన్ అలీఖాన్ సా॥ గారు ఆరోగ్యముకొరకై బొంబాయి చికిత్సాలయమునకు వెళ్లియుండి తిరిగివచ్చినారు.

గుల్బర్గాజిల్లా నాయబ్ నాజంజిలాలు అగు మౌల్వి అహమద్ మొహిజుద్దీన్ అలీఖాన్ సా॥ కూడ వచ్చినారు.

బాయన్ హ్యాట్ కమిషనరు అగు మిస్టర్ యస్. యం. హాదీగారు హైదరాబాదుకు విచ్చేసినారు.

సర్కార్ ఆలీ నాయబు నాజిమగు ఖాజీ రాయలగు మౌల్వి సయ్యదుయూసఫ్ అలీ గారు ఆలీగఢుకు వెళ్లియుండిరి. తిరిగి హైదరాబాదుకు విచ్చేసినారు.

ఉస్మానాబాదుజిల్లా రక్షకశాఖ మొహతెమీంగారగు యస్. యన్. రడ్డిగారలు హైదరాబాదుకు వచ్చియున్నారు.

జిల్లారక్షక శాఖాధిపతులగు మిస్టర్ జే. యి. ఆర్మ్‌స్ట్రాంగుగారు ౩ మేరేక ౨౭ ఖుర్దాదు ౧౩౫౪ శుక్రవారము సాయంత్రము ౫ గంటలకు తెనిసు ప్రమీలకు బేగంపేట స్టేషనుద్వారా భూపాల్ రాష్ట్రమునకు వెడలగలరు. అక్కడ పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్ పదవిని స్వీకరించగలరు.

ఘ. ఘ. వ. ప్రిన్స్‌మాదిరి ద్వితీయాధ్యక్షులగు నవాబ్ సర్ హైదరునవాజ్ జంగు బహాదరు గారు ౨౫ ఖుర్దాదు ౧౩౫౪ నాడు ఉదయము ౭ గంటలకు ఢిల్లీనుండి హైదరాబాదు విచ్చేసినారు, స్టేషనుగకమునకు పలువురు గొప్ప ప్రభుత్వోద్యోగులు వచ్చి స్వాగతమిచ్చియున్నారు.

వాణిజ్య పారిశ్రామికశాఖవారి ఆజ్ఞ

నోటిఫికేషన్ నెం. ౮, తేది ౮ ఖుర్దాదు ౧౩౫౪

హైదరాబాదు బాయిలర్లు మరియు యంత్రములశాసనము, ౧౩౫౪ గఫ యొక్క దఫా ౩ చే యివ్వబడిన అధికారము నుపయోగించి ఘ. ఘ. వ. నిజాంగారి ప్రభుత్వమువారు ఘ. ఘ. వ. నిజాం రాష్ట్రములో సేగసమొక్క సానివశములోనుండు లేక యాజమాన్యముక్రిందనుండు బాయిలర్లకు సదరుశాసనము వర్తించకుండ అనుగ్రహించినారు - అని ప్రభుత్వమువారి ప్రకటనశాఖ ద్వారా తెలిసినది.

రైలుక్రిందపడి చచ్చుట

౨౩ ఖుర్దాదు ౧౩౫౪ నాడు హైదరాబాదు (దక్కన్) నుండి వెలువడిన యొకవార్త యిటుల తెల్పుచున్నది:—

రైల్వేకు సంబంధించిన యొక ఉద్యోగి రైలుడబ్బా మెట్టుపయి నిలిచియుండెను. ఆడబ్బా యింకొక డబ్బాతో చేర్పబడుచుండెను. అటిసమయమున ఆయన రైలుడబ్బా చక్రముక్రింద చిక్కి నలిగిపోయెను. వెంటనే అతనిని ఆసుపత్రికి చేర్పి రక్షించ కోరిన తక్షణమే అతడు మరణించెను.

మరణము

కరోడ్గిరీశాఖయొక్క పూర్వపు అధ్యక్షులగు నవాబు సాహెబు నవాజ్ జంగ్ బహద్దరుగారు ౨౫ ఖుర్దాదు ౧౩౫౪ నాడు దివంగతులైరి. యిందుకై కరోడుగిరీశాఖయిప్పటి అధ్యక్షులగు జంగుబహాదర్ గారు ఒకరోజు శెలవొసంగినారు. వీరికి పుత్రులు న్నారు. యిప్పుడు గుల్బర్గా మునిసిపాలిటిగా గుల్బర్గాజిల్లాలోనున్నవారగు మిస్టర్ ఖురాజాషాహ్ చీఫ్ గారు యీవారికొమారులనియు మరికొందరు కూడ ప్రభుత్వోద్యోగులు గాన్నారనియు తెలియుచున్నది.

ఉద్యోగవిషయములు

సంయుక్త రాష్ట్రపు పోలీసుయిన్స్పెక్టరుజనరల్ అగు హాలిన్సుగారు వచ్చేవరకు అండర్ సక్‌గారు వీరిస్థానములో పనిచేయుదురు. అండర్ సక్ గారి స్థానములో ఖాన్ బహాదర్ అబుల్ మతీను సా॥ అపరాధపరిశోధక మొహతెమీంగారు పనిచేయుదురు.

ముస్లిమేతర కాన్ఫరెన్సు హైదరాబాదు

స్వచ్ఛంద సేవకదళము

కాన్ఫరెన్సుసందర్భమున పనిచేయుటకు ముస్లిమేతర ప్రజలనుండి ౨౦౦ మంది వాలంటీర్లుగా తమపేర్లను ప్రకటించుటకంగీకరించిరి. యిట్టి అవకాశము యువకులు తమ్ము కొక సంఘముగా సమాలోచన కార్యక్రమమును ప్రకటించవలసి వచ్చెనున్నారు. యీవిషయమున వివరములు స్వచ్ఛందసేవక దళాధ్యక్షులగు ఎజ్జంపట్ల నారాయణ గారి ప్రతిపాదించబడు నాయకు వ్రాసి తెలిసికొనవచ్చును.

క్రొత్త ఆహ్వానసంఘ సభ్యులు

శ్రీయుత సింగంసెట్టి వెంకటస్వామిగారు వకీలు గొల్లఖిడ్కి, ౫౦౦ రూపాయలు దయచేసి ఆహ్వానసంఘ సభ్యులుగా చేరి కాన్ఫరెన్సు కార్యనిర్వాహకులకెంతయో ప్రోత్సాహము నొసగిరి. ఇట్లే శ్రీయుత ధర్మాయిరాజన్న గారు (రాఘవకరం) ౫౦౦ రూపాయలిచ్చి ఆహ్వానసంఘ సభ్యత్వము నంగీకరించిరి.

సవరణ

హైదరాబాదు సభ్యులు శ్రీయుతులు పల్లి నరసయ్యగారు, మరిపల్లిసత్యయ్యగారు శ్రీరామ వెంకన్న రామస్వామిగారు (గడ్డెకండగారి సోదరులు) హైదరాబాదువాసులగు సిలకంఠం రాజయ్యగారు, భద్రినరసింహులుగారు. డాక్టరు రామశెట్టి వెంకయ్యగారు ౫౦౦ రూపాయలచొప్పున దయచేసినారు. పద్మరత్నేశ్వరయ్యగారినిగారిని ౫౦౦ రూపాయలు. కొత్తపత్రికలో పొరపాటున ౨౫౦ చొప్పున ఇచ్చినట్లు ప్రకటించబడినది. పాఠకులు ఈసవరణను గమనింతురు గాక!

పింగళి జనార్దనరెడ్డి స్మారకనిధి.

విద్యార్థివేతనములు

పై విద్యార్థివేతనములు కోరు రెడ్డివిద్యార్థులు నాకుదరఖాస్తులు మే నెల ఆఖరులోగా చేరునట్లు పంపుకొనవలెను. మెట్రికులేషన్ పరీక్షలో కడతేరినవారును, టెక్నికల్‌గాని, ఇంజనీయరింగుశాఖలకుగాని, వ్యవసాయమునకుగాని చదువదలచువారే దరఖాస్తుయివ్వకొనవలెను. ప్రాతవిద్యార్థులును మరల నూతనసంవత్సరవేతనములుకోరినచో గతసంవత్సరపరీక్షాఫలితములను తెలుపుకొనుచు దరఖాస్తుపంపుకొనవలెను. వివరములకు కార్యదర్శిని విచారించగలరు.

సు. ప్రతాపరెడ్డి, కార్యదర్శి.
గోలకొండ పత్రికాలయము
దక్షిణ హైదరాబాదు.

కొన్ని విచిత్రమైన వృక్షములు

అగ్ని కురిపించు వృక్షము

ఇది జపానుదేశమందున్నది. దీనియాకులు తేలికయైనవి అమేఘచ్ఛాయగలిగియుండిచాలయందముగానుండును. భానుడస్తాద్రికేగినపిదప ఈవృక్షము అగ్నినికురిపింపనారంభించి అర్ధరాత్రివరకట్లే చేయుచుండును. నడిరేయితర్వాత అగ్ని వర్షముతక్కువగుచు ప్రభాతకాలమువరకు నిప్పంతయు చల్లారును.

పాడునట్టి వృక్షము

ఇది అమెరికాయడవులయందు కనబడును. గాలి వీచునపుడు దీనియాకులనుండి వొకవిధమయినరాగము బయల్వెడలి వనమంతయు ప్రతిధ్వనించుచుండును.

ఎప్పుడును పచ్చగనేయుండు వృక్షము

ఇది అమెరికాయందుమాత్రమే గలదు. ఇదియెప్పుడును పచ్చగనేయుండి పూవులచేనిండియుండును.

విశ్రాంతినొసగువృక్షము

ఇది సింహళద్వీపమునందుకలదు. దీనియాకులు మిక్కిలి పెద్దవిగానుండి వొక్కొక్కయాకునీడయందు పదిమంది మనుష్యులు సౌఖ్యముగాకూర్చొనునంత వీలుకలిగియుండును.

లాభకరమగు వృక్షము

ఇది చైనా దేశమునందుకలదు. దీనినుండిమయినమువలె నుండునొకవస్తువు లభించును. దానినిజనులు మయినపువత్తులు చేయుటకుపయోగింతురు.

ప్రాణములుతీయునట్టి వృక్షము

ఇది బ్రాజిల్ నందు కలదు. ఎవరేని దానిని తాకినవాని రక్తమునంతయు పీల్చివేయును. అప్పుడు వాడుమృతినొందును.

ఒకవింత వృక్షము

అరేబియాదేశమునందొక వింతవృక్షముగలదు. దానివిత్తనములనునూరి ఎవరికేని తినిపించిన వాడు నవ్వుచు,యెగురుచు నాట్యమునారంభించి ఒకగంటవరకట్లే చేయుచుండును. తర్వాతపండుకొనును. మేల్కొనినపిదప వాడుమరల తనసహజస్థితిని బడయును.

ఒకభయంకర వృక్షము

ఇది బర్మాదేశమునందును, హిమాలయ పర్వతప్రాంతములందునుగలదు. దీనియాకు వెనుకభాగమున మునివెన్నెముకవంటి యొకవస్తువుండును. దానినెవరేని ముట్టినట్లు గుచ్చుకొని విషసంయోగమగును. అవిషమంతయుశరీరమువ్యాపించి యతడు మృతినొందును.

వెండ్రుకలనూడదీయు వృక్షము

ఇది దక్షిణఆఫ్రికాయందుకలదు. గుడేని యొకజంతువు దానికొన్నియాకులనుతినిన, వెంటనేదాని వెండ్రుకలన్నియు రాలిపోవును.

(అనువాదము, పూల్ నుండి)

మైసూరులో మహారాజాబహాదర్ గారు

మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహాదర్ గారు నవాబు బహాదురుజాబహాదర్ గారు ఉభయులు మైసూరు ప్రధానమంత్రియగు సర్ మిర్జాయిస్మాయిల్ గారి విందారగించినారని తెలియుచున్నది.

పెద్దపులి భయము

ఆరికెల గ్రామనివాసులు జిల్లాకలెక్టరు సదర్ తాలూకావారికి ఒకమహజరు పంపుకొన్నారు. యిందలి వివరములు క్రిందనుదహరింపబడుచున్నవి

ఆరెక్కెలా, తమ్మాయిపల్లి, మత్తైవర్సింగరావుపల్లి, రామతీర్థము, యెల్లంపల్లి, వెంకటాపురము, కొత్తపల్లి, ఈగ్రామప్రాంతములలో యిస్కంద్యార్ గతరెండునెలలనుంచి పెద్దపులి, రెండుమూడు చిరుతపులులు యిష్టప్రకారము సంచరించుచు సాయంత్రముకాకముందే గ్రామములలో ప్రవేశించి గొడ్లను పరిమితిలేకుండభక్షించుచున్నవి ఇద్దరుపిల్లలను, ఒక స్త్రీని మూస్తరుమనుష్యులనుయిదివరకు చంపివేసినట్లుపోలీసులకు తెలుపబడియున్నది ఇప్పుడు వేసవికాలముకనుక తాగీతోతసమయము పొలము వద్దసాయంత్రము కావలాయుండుట మిక్కిలిశ్రమయగుచున్నది ఈపైగ్రామములవారలమీద వాట్యమాడుచున్నది.వృత్తుల్య భయమువల్లవణికిపోవుచున్నారు. కనుక ప్రభుత్వము వారుతొందరగా శ్రద్ధవహించి పశువుల అపన్నివారణకొరకై క్రూరమృగముల చంపుటకుగాను ఏర్పాటు చేయగలరని ప్రార్థింపబడినది

తుంగభద్ర ప్రాజెక్టు
నీటిపంపకము తగాదా

తుంగభద్రప్రాజెక్టు నీళ్ళపంపకపు సమస్య యింకా పరిష్కారముకాలేదు. నీళ్ళపంపకముకొరకై మూడుయంత్రములు వేర్వేరు స్థలములయందు నిర్ణయించగలరని యిప్పుడు ఒకయంత్రము హాస్పేటలో స్థాపించినారనియు తెలియుచున్నది

మున్నూరుకాపుసభ విరాళము

శ్రీయుత దశుపై రామన్న గారు రు॥ ౨౫
,, సింగము వెంకటస్వామిగారు వకీల్ ౨౫

దయతో నాముకద్దానమొసర్చిన విరాళములకొసగి. వీరికికృతజ్ఞతాభివందనము లర్పించుచున్నారు.

స్థలము

హైదరాబాదు కాచీగూడస్టేషను రోడ్డునయున్న తుల్జా భవనములో సభజరుపుటకు నిర్ణయమైనది.

భోజంనరసిములు

హైదరాబాదు చక్కెర	బొగ్గారి	..	13-4-0
తేరుపెసరగింజలు చిన్నవి		..	17-0-0
పసుపు		.	16-8-0
మిరపకాయములు	మొదటి	.	35-0-0
	బరకు	.	26-0-0
చింతపండు	మొ॥	.	14-0-0
కొత్తది	బరకు	..	15-0-0
మెంతులు మంచివి ౧ఋ శేర్లకు			9-4-0
అల్లం	౧.. శేర్లకు మొదలు		[illegible]
తేరుకొన్నెమారా	౧.. .		4-2-0
నెయ్యి		.	10-0-0
తెల్లగసాలు	౧.. . మొ॥		[illegible]-4-0
ఎర్రగసాలు	మొ॥		9-12-0

హైదరాబాదు
బజారు దరలు

(కోడారపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్ గంజ్)

౨--౫--౧౯౩౫

		పల్లాకి	రు.అ.
గోధుమలు తెల్లాల్య మొ॥		,,	13-8-0
	బరకు	,,	13-9-0
బియ్యము దొడ్డువి	మొ॥	,,	14-0-0
,, వానకాలంల క్రొత్తవి మొ		,,	15-0-0
	బరకు	,,	15-5-0
,, డిటో	పాతవి మొ॥	,,	17-0-0
,, కృచిపాంబాయిలు కొత్తవి		,,	16-12-0
,, రామసాగరాలు	కొత్తవి	,,	14-0-0
,, పిహోడీలు	మొదలు	,,	14-4-0
కందులు	పెద్దవి	,,	10-8-0
కందిపప్పు	పెద్దది	,,	13-8-0
పచ్చపెసలు		,,	12-8-0
పెసరపప్పు		..	14-0-0
నల్లపెసలు		,,	8-4-0
మినుములు		,,	8-14-0
మినప పప్పు		,,	15-0-0
అలచలు		,,	6-8-0
జొన్నలు		,,	9-12-0
శనగలు		..	12-8-0
పెసలు		,,	11-0-0
పెనగపప్పు		..	14-4-0
వుప్పు		,,	12-0-0
తవుడు		,,	4-8-0
పత్తిగింజలు		..	5-0-0
ఆముదాలు		..	11-4-0
ఆముములు		,	[illegible]
బటాణాలు	మొ॥	..	[illegible]
బెల్లము		..	19-0-0
ఎఱ్ఱచక్కెర		..	19-0-0
తెల్లచక్కెర		,,	18-0-0

హైద్రాబాదులోని వైద్యులు, వకీళ్లు పెద్దవారేమి చెప్పుచున్నారనగా

అంటిమలేరియా గుళికల సర్టిఫికేటు

మ. ఘ. శ. నిజాం రాష్ట్రీయము యొక్క ఉస్మానియా విశ్వవిద్యాలయపు వ్యాసరచన, తర్జుమాల శాఖమండి వచ్చినది.

తారీఖు ౨ ఫర్వర్ది ౧౩౪౩ ఫస్లి.

౭౫ ఇ. మెహెబూబ్ రాండము.

అమీన్ సాహెబ్ గారి అంటిమలేరియా గుళికలను నేను స్వయముగ వాడి చూచినాను. నాయింటిలో కొందరికిని వాడినాను. ఇట్లు నేను స్వయముగా పరీక్షచేసి చూచినతర్వాత, మలేరియాజ్వరమును పోగొట్టుటయందు ఈమాత్రలు క్వైనాకంటెను ఎక్కువగుణమిచ్చునవని నేను చెప్పగలుగుచున్నాను. ఈమాత్రలయొక్క గుణములలో అన్నిటికంటె గొప్పది యేమనగా అవి క్వైనాకలుగజేయు దుష్ఫలితములను ఎంతమాత్రము కలుగజేయవు. నోరెండుకొనిపోవునట్లుచేయుట, చెవులలో శబ్దము, వికారము మొదలగు దుర్గుణములు క్వైనావలె కలవు.

దస్తఖతు—ఏ. హసన్
వ్యాసరచన తర్జుమాలశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయము,
హైదరాబాదు-దక్కన్.

ఇంటర్నేషనల్ కంపెనీ డైరెక్టరు, యస్. ఏ. కాజ్మిగారు

హైదరాబాదు-దక్కన్
౫ ఫిబ్రవరి 1936

కొన్ని నెలలక్రింద నేనుఎక్కువ మలేరియాజ్వరముచే పట్టబడియున్న సమయమున సయ్యదు ఆహమద్ గారు నాకు అమీనుగారి అంటిమలేరియాగుళికల ప్యాకెట్టు నొకదానిని దయతో నిచ్చిరి. నేనుగుళికలను వాడితిని. ఆజ్వరము ఆశ్చర్యముగా అనాటి సాయంకాలమునకే వాల్ప రము తగ్గిపోయెను. నేనుగుళికలను వాడినతరువాత, కొందరుమిత్రులకును నిచ్చితిని. అన్ని సందర్భములలోను గుళికలు చాల ఉపయోగకారులుగ కనబడెను. కుటుంబము నిర్భయముగ వాడవచ్చుననియు, ఈగుళికలను పుచ్చుకొనవలసినంతకంటె యెక్కువపుచ్చుకొనినను క్వైనా పుచ్చుకొనినప్పుడువలె రోగికి చెడుఫలితమేమియు కలుగదనియు తెలిసికొనుటకు సంతోషముగున్నది.

అట్టి ఉపయోగకరమగు భారతదేశీయౌషధమును తయారుచేసిన ఏ. అమీన్ కంపెనీ అందుకో, బొంబాయివారిని నేను హృదయపూర్వకముగా అభినందించుచున్నాను. ఉష్ణదేశవాసులకు మలేరియా వ్యాధి రాకుండచేయుటకు గొప్ప వరప్రసాదముగ నుండగలదని నమ్ముచున్నాను.

దస్తఖతు/—యస్. ఏ. కాజ్మి

---

౮ ఫర్వర్ది ౧౩౪౩ ఫస్లీ   హైదరాబాదు (దక్కన్)

నేను అంటిమలేరియా మాత్రలను నాసేవకులలో ఒకరిచేతను, నా బంధువులలో ఒకరిచేతను ఉపయోగించునట్లు చేసితిని.

ఇద్దరికిని మేలుకలిగినది. ఈమాత్రలు మలేరియా జ్వరములో తప్పక నుంచిగుణము నిచ్చును. అందులో వెంటనే కలిసియున్నను, అవంతలో దానిగుణములు చాలకరకు శుద్ధి చేయబడినవి కాబట్టి భయములేదు.

దస్తఖతు/—మహమ్మద్ బాకర్
మొహతెమీం, యునాని డిస్పెన్సరీ

శాస్త్రిపురము
హైదరాబాదు (దక్కన్)
౧ ఫిబ్రవరి ౧౯౩౬

నేను అమీనుగారి అంటి మలేరియా గుళికలను మలేరియానివారణకై శిశువులకును పెద్దవారికినికూడ ఉపయోగించి చూచినాను.

ఆగుళికలను ఉపయోగించి చూచుటవలన నాకు మొత్తముమీద కలిగిన అభిప్రాయ మేమనగా అవి అప్పుడప్పుడు వచ్చు జ్వరములు (పారదర్శకముతో నున్నప్పుడు వాటివిరామం) నివారణజేయుటలో మంచిపని చేయును.

దస్తఖతు/—మహమ్మద్ ఆలీఖాన్
జిల్లాల వైద్యశాలల డైరెక్టరు
మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము.

యునాని దవాఖానాశాఖ హారిబావులి,
మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము

నెం. ౧౨౯   తారీఖు ౩ ఫర్వర్ది ౧౩౪౩ ఫసలీ

ఇంతుకువలన యివ్వబడునదేమనగా ఏ. అమీనుకంపెనివారి అంటిమలేరియాగుళికలు రుజువైనట్టియు నివారణమైన నిమ్మట రోగులచే ఉపయోగింపబడినవి. యివి ప్రత్యేకముగా లాభకరములని కనబడినవి. అంతే.

దస్తఖతు/— మహమ్మద్ ఫఖ్రుద్దీన్ ఖాన్
ఇన్స్పెక్టర్ దవాఖానా
(యునాని, హారిబావులి)
మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము.

మ. ఘ. వ. నిజాం ప్రభువువారి మైసారం యునాని దవాఖానా శాఖనుండి వచ్చినది
తేది ౩ ఫర్వర్ది ౧౩౪౩ ఫసలీ

౧౦౯ మందికి ఇవ్వబడినవి. యిచ్చుట యేమనగా అంటి మలేరియాగుళికలు రోగులచే ఉపయోగింపబడెను. చాలా మంది రోగులకు లాభముకలిగెను. ఈగుళికలను కనిపెట్టినవారు ప్రతిరోగికి తీసికొనవలసిన పరిమాణమును తగ్గించి నిర్ణయించుట మంచిది.

దస్తఖతు/ మొహతెమీం, దవాఖానా.

మంజానలీ జిన్నింగు అండ్ ప్రెస్ ఫ్యాక్టరీ
నాందేడు (దక్కన్)

మీ అమీను అంటిమలేరియా గోలీలు మలేరియాలో చాలమేలు చేసినవి. కొన్ని క్రొత్తకేసులలోకూడ మంచిపనిచేసినవి. మీ నమ్మదగిన ఉద్యమముచే మీకువ్యాపారములో సంతోషము కల్గుననితలంచుచున్నాము.

మేనేజరు

హైదరాబాదు (దక్కన్)

అంటిమలేరియా గోలీలు మలేరియాక్రిములను చంపుటలో చాలా జయమును గాంచినవి. ...మలేరియాలో ఉపయోగించుటకు యితర ... నదని నను కనుగొనబడియుండలేదని ... చెప్పగలను.

హైదరాబాదు

నాందేడు (దక్కన్)

అమీనుగారి అంటిమలేరియా గోలీలు మలేరియాలోను యున్ఫ్లుయెంజాలోను చాల ఉపయోగకరములని కనుగొంటిని

యం. బి బి యస్.

అమీను అంటిమలేరియా గోలీలు

గోల్డు మెడలు

౧౯౩౪ వ సంవత్సరము ఎచ్. ఓ. ఎచ్. ఫీల్డుకమిటీవారు అమీను స్పెసిఫికునకు గాను యిచ్చిన మొదటితరగతి విలువ నగదు.

దీర్ఘకాలము బాధించు పరుసజ్వరములు, విషమశీతజ్వరములు—వీటిలో యెన్నిరకములుకలవో అన్నిరకములను అమీనుఅంటిమలేరియా గోలీలు నయముచేయును. ఈగోలీలు తప్పకనయము చేయును. వాటివలన కలుగుఫలితము స్థిరమైనదనిరుజువుచేయబడినది. ఎప్పటికిని ఒకసీసా దగ్గరవుంచుకొనుము.

ఈప్రత్యేకౌషధములో గురాంచాయక్స్ట్రాక్టు, చిరెటాయక్స్ట్రాక్టు, ఫాక్సిల్ యక్స్ట్రాక్టు, కార్డామోమిసినా, సింకోనారబ్, సార్డు, యింకను యితర నిర్దోషములైనఔషధులు చేర్చబడినవి.

ఆర్సెనిక్, స్ట్రిక్నైను, అకొనైటు మొదలగునవి దీనిలోచేరలేదు. క్వైనావల్ల చెముడుకలుగుటతప్పని సరియైనపుడు యీమాత్రలు మిక్కిలి ప్రయోజనకరములు. స్త్రీలుగర్భవతులుగనున్నపుడు గాని ఋతుసంబంధదోషములు గల్గియున్నపుడుగాని యీమాత్రలవాడవచ్చును. శిశువులకు బాలురకుకూడ వీనినివాడుటవల్ల ప్రమాదము లేకుండుటయేగాక లాభముగలదు,

ఉచిత నమూనాకై వ్రాయుడు

డాక్టర్లను, ఫ్యాక్టరీలును, ధర్మసంస్థలును కోరినచో ౧౦౦ గోలీలనమూనాలు ఉచితముగా పంపబడును టపాచార్జీలకుగాను ౧ ఏ. అమీన్ అండుకో, బొంబాయి ౩ అను అడ్రెసునకు ... టిక్కెట్లు పంపుడు.

౧౦౦ గోలీలుగలవు,
సీసాఒకటింటికి వెల ౧ రు.
(ప్యాకింగుచార్జి, టపా చార్జీలు వేరే)

ఒక్కసీసాను అంతకంటె యెక్కువ సీసాలుకొనువారికై ప్యాకింగు టపాచార్జీలు పడవు.

హైదరాబాదు మునిసిపాలిటి
ఈశాఖోద్యోగులు అమీను అంటిమలేరియా గోలీలను పంచిపెట్టి, ఉపయోగించి చూచినారు. మంచిగా పనిచేసినవి.

మునిసిపల్ కమిషనరు కుబదులు
ఆసఫ్ నవాజ్ జంగ్

ఏ. అమీన్ అండుకో

౧౧౪, ఫ్రీరోడ్డు, కార్నాక్ బందర్, బొంబాయి ౩.
టెలిఫోను నెం. ౨౦౭౧౧, ౪౨౭౫
టెలిగ్రాం అంటిక్వినిన్

బ్రాంచి:—యక్సెల్సియర్ బిల్డింగు, హైదరాబాదు (దక్కన్)

పవిషయమునందు జూచినను యిది క్వైనాకంటె మంచి ఫలితము నిచ్చునది

శ్రీయుత ఠక్కరుబాపాగారి గ్రామకార్యక్రమము

(ఒక విలేఖరి)

౧౭ ఏప్రిల్ తేది ఉద॥ మూడుగంటలనుండి శ్రీయుత ఠక్కరుబాపా హైద్రాబాదు, సికింద్రాబాదు నందలి కార్యక్రమము ముగించుకొని గ్రామకార్యక్రమమునకై గోల్కొండ క్షేత్రమునందు బయలుదేరిరి. వారివెంట హరిజనసంఘాధ్యక్షులగు శ్రీయుత రావి. నారాయణరెడ్డిగారు, సంఘకార్యదర్శియగు శ్రీయుత్ [illegible]గారుండిరి.

ఘటకేశ్వరము చేరి, అచ్చట శ్రీయుత కొండాపురం నారాయణరెడ్డిగారిచే, సుమారు ఏడు సంవత్సరముల క్రిందట ప్రారంభింపబడి దినదినాభివృద్ధి నొందుచు, ప్రస్తుతము సమాజ సహాయ స్థితియందు జరుగుచున్న పాఠశాలను దర్శించిరి. [illegible] పాఠశాలలో హరిజనుల విద్యార్థులకితరులతో సమానమైన అవకాశముల నొసంగినందుకు ప్రశంసించిరి. ప్రస్తుతము పాఠశాలయందలి హరిజన విద్యార్థుల సంఖ్య ఎనిమిది. ఇంక [illegible] హరిజన విద్యార్థులు పాఠశాలకొచ్చుటకు [illegible] రెడ్డిగారి సదుద్దేశము. అటుపిమ్మట నారాయణరెడ్డిగారి స్వగ్రామమగు కొండాపురమునందలి హరిజనవాడను సుదర్శించిరి. సుమారు నాలుగువందల గజములదూరము నడచిరి, అచ్చటి హరిజనులు మిక్కిలి ఉత్సాహముతో, ఠక్కరుగారి నాహ్వానించిరి. ఇచ్చట హరిజనుల [illegible] బ్యాండు వాయిద్యముకూడ [illegible] గలదిగలదు, [illegible] సమయానికి ఫారము (Uniform) లోనుండి బ్యాండువాయిద్యముతో ఠక్కరుగారిని సమక్షముకు [illegible] హరిజనవాడ యందే ఠక్కరు బాపాగారు హరిజనులతో మచ్చటించిరి, [illegible] సంఘము వారిచే నడుపబడుచున్న హరిజన పాఠశాల విద్యార్థులు, [illegible] గుస్తూ యుండిరి. ఠక్కరు బాపాగారు మద్యపానము [illegible] ప్రతిజంతువుల [illegible] భుజింపకూడదనియు. [illegible] మంచిపిల్లలుగా యుండవలెననియు, తమ బాలబాలికలను హరిజన పాఠశాలకంపించి; విద్యనభ్యసింప జేయవలయుననియు; హరిజనుల సమూహమును సంబోధించిరి. [illegible] గ్రామములందు [illegible] హరిజనులు [illegible] రెడ్డిగారు [illegible] తెలుగులో [illegible] పాఠశాలకు [illegible] హరిజనులు [illegible] బాలబాలికలను పాఠశాలకు పంపవలయుననియు [illegible] హరిజన విద్యార్థుల [illegible] శ్రీయుత ఠక్కరుగారికి [illegible] బడెను.

అటుపిమ్మట ఠక్కరుగారు [illegible] గ్రామమునకు వెళ్లిరి. ఇది రావి నారాయణరెడ్డిగారి గ్రామము. [illegible] కీర్తిశేషులగు రెడ్డిగారి [illegible] చిహ్నముగనే [illegible] హరిజన పాఠశాల యొక్క [illegible] ఠక్కరుగారి సందర్శనమున [illegible] పాఠశాలయందు బాల [illegible] విద్యనభ్యసింప [illegible] హరిజనులకీ పాఠశాలపై ప్రత్యేకాభిమానము [illegible] అచ్చటనున్న హరిజనవిద్యార్థులను [illegible] పాఠశాల ఆరంభోత్సవము [illegible] హరిజనుల [illegible] హరిజన పాఠశాలకు [illegible] చిన్నదయిన [illegible] నారాయణరెడ్డిగారి [illegible] శ్రీయుత ఠక్కరుగారు రా [illegible] బొల్లేపల్లినుండి బయల్దేరిరి

బాలికల ఉన్నత పాఠశాల

హైద్రాబాదు

ఖమ్మంమెట్టు ఆంధ్రమహాసభ విరాళములు

		రూ అ పై
౧. సంఘములలో బాలికలవేదికవసూలు చేయబడినవి		౩౩_౧౧_౬ హాలీ
౨. ,, ,, కల్దారు	౨౦_౫_౬	౨౩_౧౧_౯ ,,
౩. సభలో ప్రకటింపబడినవసూళ్ళు		౪౧_౦_౮ ,,
౪. వాగ్దత్తములు		౩౨౦_౧౦_౯ ,,
	మొత్తము	౪౯౯_౧_౧౧ ,,
బ్యాంకువారిచే అంగీకరించబడని కొనిపెట్టుబడి చెల్లింపబడిన ౦_౧౪_౯ కల్దారు		౧_౧_౨
	మిగత	రూ ౪౯౭_౦_౯

కేంద్రంలో జమాకాబడిన మొత్తము		
డిసంబరు	౨౧౯_౪_౩	
జనవరి	౩౩_౦_౦	
ఫిబ్రవరి	౧౧_౧౦_౯	రూ ౩౩౭_౭_౯
మార్చి	౩౭_౩_౦	
ఏప్రిలు	౫_౮_౦	
మొత్తము	౨౯౭_౪_౧౧	౧౫౦_౧౩_౦
చెల్లించినది	౧_౧_౨	వసూలు కావ
	౨౯౬_౩_౯	లసిన మొత్తం

వివరములు

౧. మ. రా.	పులిజాల వెంకటరంగారావుగారు	౩౫_౦_౦
౨. ,,	మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు	౪_౧౩_౦
౩. ,,	[illegible]గారు	౫_౦_౦
౪. ,,	పటేల్ విఠ్ఠలరావుగారు	౫_౨_౦
౫. ,,	రావులపాటి సీతారామారావుగారు	౪_౦_౦
౬. ,,	మాడపాటి రామేశ్వరరావుగారు	౫_౦_౦
౭. ,,	అర్వపల్లి నరసింహమూర్తిగారు	౫_౦_౦
౮. ,,	కార్యదర్శి కొత్తపల్లి సేవాజనసంఘం	౨౫_౦_౦
౯. ,,	పైడిమర్రి సుబ్బరాయ చౌదరిగారు	౧౦_౦_౦
౧౦ ,,	కార్యదర్శిగారువిద్యార్థిసంఘంనల్లగొండ	౭_౦_౦
౧౧ ,,	వనం వేంకటనరసింహారావుగారు	౫_౦_౦
౧౨ ,,	పడిలె నారాయణగారు	౨_౦_౦
౧౩ ,,	మందుముల రామచంద్రరావుగారు	౪౮_౦_౦
౧౪ ,,	తిరునగరి రాఘవశర్మగారు	౨_౦_౦
	మొత్తము	౧౫౮_౧౫_౦

కొన్నరొమ్ము సందర్భమున లభించిన పైసహాయము పాఠశాల కార్యనిర్వహణమున కెంతయో తోడ్పడినది. ఇట్టి అమూల్యమయిన ద్రవ్యసహాయమొనర్చిన దాతలకందరకు పాఠశాలపక్షమున అనేక కృతజ్ఞతావందనములనర్పించుచున్నాము. పాఠశాలయొక్క పంచవత్సరము త్వరలో ముగియును. కార్యనివేదిక మతియారు చేయుచున్నాము. వసూలుకావలసిన మొత్తము రూ ౧౫౦—౧౩—౦

వీరిలో కొందరివారి వివరములు సరిగా తెలియకపోవుటచేత మాచే వ్రాయబడిన ఉత్తరములు అందలేదన్న సందేహములు గలదు. కనుక దయచేసి పైమొత్తములను త్వరగా పంపవలసినదిగా అనువ ప్రార్థించుచున్నాము.

మా. హనుమంతరావు

కార్యదర్శి.

గోలకొండపత్రికా ప్రచురణములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కమ్మలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
నైజామియానారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హరికల్యాణ జంత్రి	0-2-0
శాఖ కుటుంబియ్యతలు 100 కి	3-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

నోటు:—హిందువుల పండుగల పత్రికలు ఖర్చైపోయినవి.

REG. No. N 45 **Reg. No. M. 2185**

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Deccan. Editor K. Balakrishna Reddy